E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ     డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 183 (కాంప్లిమెంటరీ కాపీ) 5-4-2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
ఈ పత్రిక & డిజిటల్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి 9948686969




## -తెలంగాణ వ్యాప్తంగా భానుడి భగభగలు..

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. ఎండ తీవ్రతకు జనం అల్లాడుతున్నారు. అన్ని జిల్లాల్లో దాదాపు 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నల్గొండ జిల్లా నిడమనూరులో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని పేర్కొంది. మధ్యాహ్నం వేళ వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఒక్కసారిగా వాతావరణ మార్పులు.. అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు.. ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఏప్రిల్ మొదటి రెండు మూడు రోజుల్లోనే 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు ముందుముందు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




## బీఆర్ఎస్‌ను దెబ్బేసింది ఇదే.. 'సారు'కు తెలిసొచ్చింది!

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ (అప్పట్లో టీఆర్ఎస్) స్థాపన మొదలు.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందు వరకూ ఎదురనేదే లేకుండా పోయింది. ఎన్ని సార్లు పార్టీ పదవులకు రిజైన్ చేసినా కూడా తిరిగి బంపర్ మెజారిటీతో బీఆర్ఎస్ నేతలు గెలిచారు. కానీ గత ఎన్నికల్లో మాత్రం 39 సీట్లకే బీఆర్ఎస్ పరిమితమైంది. ఈ 39 మంది ఎమ్మెల్యేల్లోనూ ఒకరు మరణించగా.. కొందరు కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. ఇక ఎంపీలతో పాటు ఎంపీ అభ్యర్థులు సైతం పార్టీని వీడారు. టికెట్ ఇచ్చినా కూడా పార్టీలో ఉండే పరిస్థితి లేదు. ఇక చోటా మోటా నాయకులైతే పెద్ద సంఖ్యలో గట్టు దాటేశారు. ప్రస్తుతం పార్టీ పరిస్థితి దారుణం. ఉద్యమ పార్టీకి ఇలాంటి పరిస్థితి వస్తుందని ఆ పార్టీ అధినేత కలలో కూడా ఊహించి ఉండరు.



## కేజ్రీవాల్ కు కాస్త ఊరట..

సిఎం పదవి నుంచి తప్పించలేమన్న కోర్టు

దానిపై నిర్ణయం రాష్ట్రపతి, లెఫ్టినెంట్ గవర్నర్ లదే

హిందూసేన పిల్ ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

ఢిల్లీ హైకోర్టులో ఓ కీలక అంశంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. జైల్లో ఉన్న ఆయన్ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. హిందూసేన అధ్యక్షుడు విష్ణు గుప్తా వేసిన పిల్‌ను జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ కొట్టేసింది.



## డ్రైవర్ కు సీటు ఇస్తే తప్పేంటి జగన్

చంద్రబాబు వారిని హేళన చేస్తున్నారు
చట్ట సభలలో వారు కూర్చోకూడదా
విద్యావంతుడైన డ్రైవర్ కే సీటు ఇచ్చా..
వాహన మిత్ర పథకంలో ఆటో కార్మికులకు అండ
సింగనమల : చట్టసభలలో డ్రైవర్లు, ఆటో కార్మికులు ఉండకూడదా అంటూ

వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్ టిటిపి అధినేత చంద్రబాబుని ప్రశ్నించారు..
మేము సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ఆయన నేడే చిన సింగనమలలో ఆటో కార్మకులతో భేటి అయ్యారు.. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు..



## కవిత బెయిల్ పిటిషన్ విచారణ పూర్తి తుది తీర్పు సోమవారానికి వాయిదా

ఢిల్లీ : లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత.. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని అందుకుగాను తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై నేడు వాదనలు జరిగాయి.. కవిత తరుపున కపిల్ సిబాల్ తన వాదనలు వినిపించారు.. కాగా కవిత వేసిన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం తీర్పును సోమవారం వెల్లడిస్తామని చెప్పింది.



ఈ సారైన ఓటింగ్ శాతం పెరగాలి..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ నగరంలో ఎప్పుడు 40 శాతానికి మించి ఓటింగ్ శాతం నమోదు కావడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. మనం దృష్టి సారించాలి ఓటింగ్ పర్సంటేజ్ పెంచాలన్నారు. అంబర్ పేట్ నియోజకవర్గం కాచిగూడ డివిజన్ పర్యటనలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు.




హైదరాబాద్‌లో

## భారీగా నకిలీ నోట్ల కలకలం

హైదరాబాద్: సార్వత్రిక ఎన్నికల తరుణంలో హైదరాబాద్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టుబడటం కలకలం రేపుతోంది. వాహనాలను తనిఖీ చేస్తుండగా.. బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.25 లక్షల నకిలీ నోట్లను మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చినట్లు గుర్తించి.. నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

# కేజ్రీవాల్ కు కాస్త ఊరట..



సిఎం పదవి నుంచి తప్పించలేమన్న కోర్టు

దానిపై నిర్ణయం రాష్ట్రపతి, లెఫ్టినెంట్ గవర్నర్ లదే

హిందూసేన పిల్ ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

ఢిల్లీ హైకోర్టులో ఓ కీలక అంశంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. జైల్లో ఉన్న ఆయన్ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. హిందూసేన అధ్యక్షుడు విష్ణు గుప్తా వేసిన పిల్‌ను జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ కొట్టేసింది. సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే అంశం కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు.

ఈ అంశంలో న్యాయస్థానం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని బెంచ్ తెలిపింది. దీనిపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని బెంచ్ తెలిపింది. ”ప్రభుత్వం పనిచేయట్లేదని మేం ఎలా తేలుస్తాం. ఎల్‌జీ ఇందుకు సరైన వ్యక్తి. ఆయనకు మా మార్గదర్శకత్వం అవసరం లేదు. ఆయనకు సలహాలు ఇచ్చే అవకాశం మాకు లేదు. చట్ట ప్రకారం ఏం చేయాలో ఆయన ఆలోచిస్తారు” అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. పిటిషనర్‌కు రాష్ట్రపతి, ఎల్‌జీ వద్ద పరిష్కారం దొరుకుతుందని సూచించారు.

## ఈ సారైన ఓటింగ్ శాతం పెరగాలి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ నగరంలో ఎప్పుడు 40 శాతానికి మించి ఓటింగ్ శాతం నమోదు కావడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. మనం దృష్టి సారించాలి ఓటింగ్ పర్సంటేజ్ పెంచాలన్నారు. అంబర్ పేట్ నియోజకవర్గం కాచిగూడ డివిజన్ పర్యటనలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ పోలింగ్? లో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈసారి దేశం, భవిష్యత్తు కోసం ఓటు వేయాలని కోరారు. దేశాభివృద్ధి కోసం ఓటు వేయాలని దీంతో మన భవిష్యత్త్ కూడా బాగుపడుతుందన్నారు.

2014కు ముందు 50 ఏళ్లు దేశాన్ని కాంగ్రెస్ పరిపాలించిందని అంటూ ఆ తర్వాత మోడీ దేశంలో ఎలాంటి మార్పులు తీసుకోచ్చారో చూడండి అని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత పరిపాలన అందించిన మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశ భద్రతను, దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తం చేశారన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేసారు అంటూ వెల్లడించారు.

ప్రతి ఒక్కరు ఓటు వేసేటప్పుడు ఒక్కసారి ఆలోచించండి అని కిషన్ రెడ్డి తెలిపారు. గతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థలు మన హైదరాబాద్ నగరంలో ఏ విధంగా బలపడ్డాయో అందరికి తెలుసన్నారు. .. లుంబినీ పార్కు, గోకుల్? ఛాట్?, దిల్? షుక్? నగర్ లాంటి ప్రదేశాల్లో మన బిడ్డల్ని పొట్టన పెట్టుకున్నారని, .. కర్ఫ్యూలు, మతకల్లాలు, బాంబుపేలుళ్లు ఉండేవన్నారు. కానీ, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి బాంబుదాడులు లేవని పేర్కొన్నారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఐదో ఆర్థిక అతి పెద్ద దేశంగా తీర్చిదిద్దారని ఆయన తెలిపారు.

యూకే లాంటి దేశాలను కూడా వెనక్కి నెట్టేసి ఐదో స్థానంలోకి రావడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణతోనే ఆర్థికంగా బలపడ్డామన్నారు. డిజిటల్? ట్రాన్జేక్షన్? చాలావరకూ పెరిగిందన్నారు. ఈ దేశంలో నిరక్ష్యరాస్యత ఉందని కాంగ్రెస్? నాయకులు మాట్లాడారని అన్నారు. కానీ ఈ రోజు ప్రతీ చిన్న దుకాణంలో సాంకేతిక లావాదేవీలు పెరిగాయన్నారు. సాంకేతికతో ఆర్థిక లావాదేవీల్లో అమెరికాను కూడా మించిపోయామన్నారు. ఇక, రామ జన్మ భూమి, ఆర్టికల్? 370, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇలాంటి అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. సైనిక, ఆర్మీలో మహిళలకు అవకాశం కల్పించామని కిషన్ రెడ్డి తెలిపారు.

# బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా..!



మనం ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలచినట్లుగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తోపాటు ఆయన ఫ్యామిలీ విషయంలో జరిగిందనే ఓ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా బరిలో దిగడం లేదని సదరు సర్కిల్‌లో ఓ చర్చ అయితే వాడి వేడిగా వైరల్ అవుతోంది. తెలంగాణలో వరుసగా రెండు సార్లు అధికారాన్ని అందుకున్నాం.. ఇక ముచ్చటగా మూడోసారి కూడా అధికారాన్ని అందుకుంటాం. ఇది 100 పర్సెంట్ పక్కా. ఇక దేశ రాజధాని హస్తినలో ప్రధాని పీఠం సైతం హస్తం గతం చేసుకోవడమే తరువాయి అన్నట్లుగా కేసీఆర్ వ్యవహించారు.

ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి రాజకీయంగా కారు పార్టీని దేశవ్యాప్తంగా కదం తొక్కేందుకు ప్రయత్నించారు. అందులోభాగంగా ఏపీలో పార్టీ అధ్యక్షుడిని నియమించడంతోపాటు గుంటూరులో పార్టీ కార్యాలయాన్ని సైతం ఏర్పాటు చేశారు. అలాగే మహారాష్ట్ర రాజకీయాల్లో సైతం కారు పార్టీ కీలకంగా వ్యవహరించేలా పావులు కదిపారు. కానీ ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు హస్తం పార్టీకి పట్టం కట్టడారు. దీంతో గులాబీ బాస్ కేసీఆర్ ఖంగుతిన్నారు. అంతేకాదు అధికారంలో ఉన్నప్పుడు ఆయన వెంట కోటరిగా మసలిన నేతలంతా.. బీబీ పాటిల్, కడియం శ్రీహరి, కేకే, బొంతు రామ్మోహన్ వగైరా వగైరా అంతా.. టోకుగా కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీ తీర్థం తీసుకున్నారు.

ఇంతలో లోక్‌సభ ఎన్నికలు రానే వచ్చాయి. అయితే ఆ పార్టీ నుంచి బరిలో దింపేందుకు లోక్‌సభ అభ్యర్థులను ఆ పార్టీ అధినేత కేసీఆర్ వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏదురైందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే వరంగల్ ఎంపీ టికెట్ కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు బీఆర్ఎస్ కేటాయిస్తే.. తాను బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడం లేదంటూ కేసీఆర్‌కే లేఖాస్త్రాం సైతం సంధించింది. ఆ వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగింది.

మరోవైపు కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత.. సరిగ్గా ఎన్నికల వేళ ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆరోపణలతో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతోపాటు ఇతరత్ర ఆరోపణలు కేసీఆర్ తనయుడు కేటీఆర్‌ను చుట్టుముట్టి ఉన్నాయి. ఇక కేసీఆర్ మరో మేనల్లుడు సంతోష్ రావు రాజ్యసభ పదవి కాలం సైతం ముగిసిపోయింది. దీంతో టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చి రాజకీయంగా దేశవ్యాప్తంగా కారు స్టిరింగ్ తిప్పుదామని కేసీఆర్ భావించారు. కానీ ఎన్నికల వేళ.. ఆయన ఫ్యామిలీలోని ఒక్కరు కూడా ఎన్నికల బరిలో నిలబడం సంగతి దేవుడెరుగు.. ఉభయ సభల్లో సైతం ఒక్కరు కూడా లేకపోవడం గమనార్హం.

2001లో టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించారు. 2004లో ఆయన కరీంనగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇక 2009లో మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అలాగే 2014లో మెదక్ లోక్‌సభతోపాటు గజ్వేల్ ఎమ్మెల్యేగా సైతం పోటీ చేశారు. అయితే మళ్లీ వరుసగా రెండో సారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడం కోసం.. మెదక్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేశారు. ఇక 2014లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కవిత ఎన్నికయ్యారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. దాంతో కేసీఆర్ ఫ్యామిలీలోని వారు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించే వారు లేకుండా పోయారు.

ఇక కేసీఆర్ మేనల్లుడు జోగినిపల్లి సంతోష్ రావు.. రాజ్యసభ పదవి కాలం నిన్నటితో అంటే.. 2024, ఏప్రిల్ 2వ తేదీతో ముగిసింది. సరిగ్గా 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ నుంచి ఒక్కరు కూడా ఎన్నికల బరిలో దిగడం కానీ.. రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించడం కానీ లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రెండు దశాబ్దాల పాటు కేసీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ రాజకీయంగా ఒక చక్రం తిప్పింది.

అయితే వచ్చే ఈ అయిదేళ్లలో పార్లమెంట్‌లో ఈ ఫ్యామిలీ ప్రాతినిధ్యం వహించకుండా ఉన్నట్లు అయింది. టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ జెండాను రెపరెపలాడించిన కేసీఆర్.. అదే పార్టీని బీఆర్ఎస్ మార్చి.. ఎన్నికలకు వెళ్లడం ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. మరీ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చిన ఇదే కేసీఆర్.. పార్టీ పేరు మళ్లీ పాత పద్దతిలో అంటే టీఆర్ఎస్ అని పేరు మారుస్తారా? అనే ఓ సందేహం అయితే రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## బీఆర్ఎస్‌ను దెబ్బేసింది ఇదే..

## ‘సారు’కు తెలిసొచ్చింది!

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ (అప్పట్లో టీఆర్ఎస్) స్థాపన మొదలు.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందు వరకూ ఎదురనేదే లేకుండా పోయింది. ఎన్ని సార్లు పార్టీ పదవులకు రిజైన్ చేసినా కూడా తిరిగి బంపర్ మెజారిటీతో బీఆర్ఎస్ నేతలు గెలిచారు. కానీ గత ఎన్నికల్లో మాత్రం 39 సీట్లకే బీఆర్ఎస్ పరిమితమైంది. ఈ 39 మంది ఎమ్మెల్యేల్లోనూ ఒకరు మరణించగా.. కొందరు కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. ఇక ఎంపీలతో పాటు ఎంపీ అభ్యర్థులు సైతం పార్టీని వీడారు. టికెట్ ఇచ్చినా కూడా పార్టీలో ఉండే పరిస్థితి లేదు. ఇక చోటా మోటా నాయకులైతే పెద్ద సంఖ్యలో గట్టు దాటేశారు. ప్రస్తుతం పార్టీ పరిస్థితి దారుణం. ఉద్యమ పార్టీకి ఇలాంటి పరిస్థితి వస్తుందని ఆ పార్టీ అధినేత కలలో కూడా ఊహించి ఉండరు. దెబ్బకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లు జనంలోకి వచ్చేశారు.

మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్

ఇదిలా ఉండగా.. అసలు పార్టీకి ఇంత దారుణ పరిస్థితి రావడానికి కారణమేంటని విశ్లేషించుకున్న గులాబీ పార్టీకి తెలంగాణ భవన్ వాస్తే దెబ్బకొట్టిందని తెలిసిందో.. మరో కారణమో కానీ వాస్తు మార్పులకు తెరదీసింది. తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేయాలని గులాబీ బాస్ నిర్ణయించారట. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల వలసలతో బీఆర్ఎస్ పెద్దలు వాస్తుపై ఫోకస్ పెట్టారని సమాచారం. తెలంగాణ భవన్ ఎంట్రీతో పాటు ఎగ్జిట్ రాకపోకల్లో మార్పులు చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటి వరకు తెలంగాణ భవన్ ఎంట్రీ అండ్ ఎగ్జిట్‌కు బీఆర్ఎస్ నేతలు వాయువ్య గేటును ఉపయోగిస్తున్నారు. ఇకపై ఈశాన్య గేట్ నుంచి రాకపోకలు సాగించాలని వాస్తు పండితులు సూచించారట. ఈశాన్యం నుంచి రాకపోకలు సాగించేలా గేట్ వద్ద కొత్తగా ర్యాంప్ ఏర్పాటు చేశారు.

## డ్రైవర్ కు సీటు ఇస్తే తప్పేంటి జగన్

**చంద్రబాబు వారిని హేళన చేస్తున్నారు**

**చట్ట సభలలో వారు కూర్చోకూడదా**

**విద్యావంతుడైన డ్రైవర్ కే సీటు ఇచ్చా..**

**వాహన మిత్ర పథకంలో ఆటో కార్మికులకు అండ**

సింగనమల : చట్టసభలలో డ్రైవర్లు, ఆటో కార్మికులు ఉండకూడదా అంటూ వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్ టిటిపి అధినేత చంద్రబాబుని ప్రశ్నించారు.. మేము సిద్దం బస్సు యాత్రలో భాగంగా ఆయన నేడే చిన సింగనమలలో ఆటో కార్మకులతో భేటి అయ్యారు.. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం మాట్లాడుతూ%ా% టిప్పర్ డ్రైవరు చట్టసభలో కూర్చోబెట్టేందుకే టికెట్ ఇచ్చానని అన్నారు. ఎంఏ ఎకనామిక్స్, బీఈడీ చదివి డ్రైవర్ గా పని చేస్తున్న వీరాంజనేయులు ఈసారి ఘనం విషయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.. చంద్రబాబు హయాంలో ఉద్యోగం రాకపోయినా బాధపడని వీరాంజనేయులు ఉపాధి కోసం టిప్పర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడన్నారు.. ఆ పని చేయడం తప్పా అని ప్రశ్నించారు.. టిప్పర్ డ్రైవరుకు టికెట్ ఇచ్చాడని చంద్రబాబు అవహేళన చేశారని, అటువంటి నేతకు ఆటో కార్మికులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలంటూ పిలుపు ఇచ్చారు..ఈ ఎన్నికలలో కోట్ల రూపాయలు ఉన్నవారికే చంద్రబాబు టికెట్లు ఇచ్చారని, తాము మాత్రం నిరుపేదలకు సైతం అవకాశం కల్పించామన్నారు..

**వాహన మిత్రతో అండ..**

తాను అధికారంలోకి వచ్చిన తర్వాత వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.. దీని వల్ల ఎంతో మంది ఆటో కార్మికుల జీవితాలు మెరగయ్యాయని చెప్పారు జగన్. ఏడాది రూ.10వేల చొప్పున, ఐదేళ్లలో రూ.50వేలు ఇచ్చామన్నారు.

వాహనమిత్ర ద్వారా ఇప్పటివరకు రూ.1296కోట్లు ఇచ్చామని గుర్తు చేశారు.. తాము ఎప్పుడూ ఆటో, ట్యాక్సి, టిప్పర్ డ్రైవర్ల, కార్మికులకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు..

**వైసిపిలో చేరిన టిడిపి నేత..**

మాజీ ఎమ్మెల్యే, టీడీపీ కీలక నేత కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తన అనుచరులతో కలిసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ఎద్దల చెరువు వద్ద జగన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అనుచరులుతో వైయస్ఆర్ సీపీలో చేరారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ%ా% ఇక్కడికి వచ్చిన అన్నదమ్ములందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నా అన్నారు. అందరినీ కలిసే పరిస్థితి కష్టం అనేది దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఎన్నికల ప్రచారం మధ్యలో ఉన్నాం కాబట్టి, వెళ్లాల్సిన రూటు ఇంకా చాలా ఉంది. ప్రతి ఒక్కరినీ కలవలేకపోయాం అని బాధపడవద్దు అని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ అందరికీ ఇదే నా రిక్వెస్ట్ అని ప్రస్తావిస్తూ.. ఇక్కడికి వచ్చినందుకు మీ అందరికీ పేరు, పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 6వ తేదీన కావలిలో “కావలి సిద్ధం” సభ కూడా మీ దగ్గరే జరుగుతుంది. మీ అందరినీ ఆరోజు కలుస్తానని అన్నారు.

## కవిత బెయిల్ పిటిషన్ విచారణ పూర్తి

## తుది తీర్పు సోమవారానికి వాయిదా



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత.. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని అందుకుగాను తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై నేడు వాదనలు జరిగాయి.. కవిత తరుపున కపిల్ సిబాల్ తన వాదనలు వినిపించారు.. కాగా కవిత వేసిన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం తీర్పును సోమవారం వెల్లడిస్తామని చెప్పింది.

కోర్టులో వాదనలు ఇలా..

బెయిల్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన ఈడీ

కవిత బయటకు వెళ్తే సాక్ష్యాలను తారుమారు చేస్తారన్న ఈడీ

ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు సాక్ష్యుల్ని కవిత ప్రభావితం చేసే ప్రయత్నం చేశారు-ఈడీ

లిక్కర్ స్కామ్‌లో కవితకు సంబంధించిన ఆధారాలను.. నేరుగా జడ్జికి చూపెట్టిన ఈడీ అధికారులు

కవిత ప్లాన్ మేరకే రూ.100 కోట్లు ఆప్‌కు లంచంగా ఇచ్చారు.

కవిత లిక్కర్ కేసులో కీలకంగా ఉన్నారు.

కవిత తన ఫోన్లలో డేటాను ఫార్మాట్ చేశారు.

వాట్సప్, ఫేస్ టైముల డేటా కూడా లేదు.

మేం నోటీసులు ఇచ్చాక 4 ఫోన్లలో డేటా ఫార్మాట్ చేశారు-ఈడీ.

డిజిటల్ ఆధారాలు లేకుండా జాగ్రత్తపడ్డారు.

లిక్కర్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకున్న టైమ్‌లో.. కవితకు బెయిల్ ఇస్తే విచారణ కు ఇబ్బంది- ఈడీ.

లిక్కర్‌స్కామ్‌లో అరుణ్ పిళ్ళై కవితకు బినామీగా ఉన్నారు.

ఇండో స్పిరిట్‌లో 33 శాతం వాటా కవిత, అరుణ్ పిళ్లైదే..-ఈడీ

దినేష్ అరోరా అప్రూవర్‌గా మారాక అన్ని విషయాలు చెప్పాడు.

## తాగునీటిలో తగుమోతాదులోనే క్లోరినేషన్





**అమ్రాబాద్ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

మండలంలో పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు గ్రామ పంచాయతీ పటిష్ట చర్యలు తీసుకుంటుందని అమ్రాబాద్ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్ తెలిపారు. గురువారం తాగునీటి సరఫరా సమయంలో ట్యాంక్ లో నిల్వ ఉన్న తాగునీటి నమూనాలు సేకరించి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించారు. మిషన్ భగీరథ నీరు క్లోరినేషన్ ఒ.టి ద్రవణంతో కృత్యాలు చేసి వాటి ద్వారా నీళ్లు నాణ్యత తెలుస్తుందన్నారు. గ్రామంలో ఉన్న 9 ఒ.హెచ్.అర్.ఎస్ ట్యాంకిలను నెలకు రెండుసార్లు శుభ్రతపరిచి తాగునీటిని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో 52 మోటార్ల ద్వారా నీళ్లు అందిస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయం మోటార్ల సహాయంతో కూడా నీటిని క్లోరినేషన్ చేసే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామని అమ్రాబాద్ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో భానుడి భగభగ



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/ నిడమనూరు

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలుదాటాయి. ఈ క్రమంలో నల్గొండ జిల్లా అత్యధికంగానిడమనూరులో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఎండలతీవ్రత అధికంగా ఉంటుందని, ఈ సమయాల్లోపిల్లలు, వృద్ధులు బయటకు రావొద్దని వాతావరణశాఖఅధికారులు సూచిస్తున్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు నియామకం

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపాలిటీ పట్టణ బిజెపి అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు ను బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నిమించారు. ఈ సందర్భముగా కూకట్ల నాగరాజు మాట్లాడుతూ.. బిజెపి బూత్ స్థాయి నుండి కష్టపడి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించి, ప్రోత్సహించి అధ్యక్షులుగా నియమించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారాపు పర్వతాలు , పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ , బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు, నా తోటి సుల్తానాబాద్ బిజెపి పట్టణ కమిటీకి, బూత్ శక్తికేంద్రం సభ్యులకు మిత్రులు, మీడియా మిత్రులకు అందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## తన బోధనలతో జనులకు సన్మార్గాన్ని చూపిన సద్గురు సాయినాధుడు



**-ఎమ్మెల్యే కేపీ.వివేకానంద...**

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132-జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీలోని శ్రీ సాయి సహిత హనుమాన్ శివలింగ దేవాలయంలో నిర్వహించిన సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన బోధనలతో జనులకు సన్మార్గాన్ని చూపిన సద్గురువు సాయినాధుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి కుంట సిద్ధిరాములు నరేందర్ రెడ్డి జ్ఞానేశ్వర్ సమ్మయ్య నేత కాలే నాగేష్ కాలే గణేష్ ఎల్లా గౌడ్ విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన గడ్డపోతారం ఎన్ఎంఆర్ టీం కుటుంబ సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 4



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం పిల్లుట్ల గ్రామం నివాసులు, సంద్ర లలిత కన్కేష్ ముదిరాజ్ గార్ల ప్రథమ పుత్రిక అంజలి వివాహానికి తన వంతు సహాయంగా నిరుపేద పేదింటి బిడ్డకు తన వంతు ఆర్థిక సాయం చేయాలని ఒక గొప్ప మనసుతో నీలం మదన్న ఆదర్శంగా తీసుకొని గడ్డపోతారం ఎన్ఎంఆర్ టీం మరియు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్,మరియు గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు బాలుగారి నర్సింలు, అడ్వకేట్ ప్రదీప్, వార్డు సభ్యులు ఎంపీ శివ శంకర్ గార్ల ఆధ్వర్యంలో 10,000 వేల రూపాయలు వారి పెండ్లి కూతురు అంజలి తల్లిదండ్రులు లలిత కన్కేష్ గార్లకి అందజేయడం జరిగింది, శ్రీనివాస్ మాట్లాడుతూ నీలం మదన్న గత ఐదారు సంవత్సరాల నుండి నిరుపేద కుటుంబాలకు ఎంతో సేవ చేస్తున్నటువంటి సేవని గుర్తించి ఈ సేవకు మేం సైతం అంటూ ఇలాంటి నాయకుడికి తోడుగా ఉంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే భాగ్యం మా గ్రామానికి కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు నియోజకవర్గం ఎన్ఎంఆర్ యువసేన సీనియర్ నాయకులు గడ్డపోతారం శ్రీనివాస్,మత్స్యశాఖ అధ్యక్షులు బాలునర్సింలు,అడ్వకేట్ ప్రదీప్, వార్డు సభ్యులు మద్దూర్ పటేల్ శివ శంకర్,బోయ బిక్షపతి, ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు దేవాలయ చైర్మన్ మద్దూరి సుభాష్ 50 కేజీల వైస్ బ్యాగ్ అందజేయడం జరిగింది,కోశాధికారి నారబోయిన నర్సింగరావు, కార్యవర్గ సభ్యుడు ఎంపీ చక్రపాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీరామ్ నగర్ ఏ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుతున్నాయని ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు ఎక్కువగా నీరు తాగి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు హర్భజన్ సింగ్ రాజారెడ్డి మహమ్మద్ అన్వర్ సంజయ్ కుమార్ తిరుపతి యాదవ్ నర్సింగ్ రావు అమర్నాథ్ మహేందర్ ప్రకాష్ గడ్డం వెంకటేష్ సాయి కృష్ణ మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో రఘునందన్ రావు తో ప్రచారంలో పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 4

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో పటాన్చెరు పట్టణమందు భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన రావు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ప్రత్యేకంగా మార్నింగ్ వాకర్స్ మరియు పటాన్చెరు మార్కెట్ యందు రైతులతో ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూరు రాజశేఖర్ రెడ్డి, పటాన్చెరువు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస గుప్తా పటాన్చెరు పట్టణ అధ్యక్షులు నరేష్ కృష్ణ దాస్ వివిధ మండలాల అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జిలు భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ అద్దంకి దయాకర్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/నల్లగొండ



నల్లగొండ జిల్లా పరిషత్ అతిథి గృహములో జాతీయ మాల మహానాడు,కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ అద్దంకి దయాకర్ 52వ పుట్టినరోజులు వేడుకలు సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, మాట్లాడుతూ నిత్యం ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీలకు గురించి కొట్లాడుతూ దళిత బహుజన హక్కుల సాధనకై తోడుపడుతూ వారి యొక్క అభివృద్ధికి పాల్పడుతున్నటువంటి అద్దంకి దయాకర్ భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఉన్నత శిఖరాలకు అధిగమించే విధంగా ఎదగాలని భవిష్యత్తులో ఎన్నో పదవులు పొందాలని నిత్యం వారి వెన్నంటే ఉంటామని తెలపడం జరిగినది,ఈ సందర్భంగా ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానిపాటి బిక్షం మాట్లాడుతూ అద్దంకి దయాకర్ అన్నకి పుట్టినరోజు సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీల, భవిష్యత్తు కార్యక్రమం పై ఎలాంటి ప్రణాళికలోనైనా మేము తోడుంటామని తెలియజేయడం జరిగినది.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపల్లి లింగమయ్య, మునుగోడు మాల మహానాడు అధ్యక్షుడు చలిచీమల యాదగిరి, తెలగమల మురళి, కట్ట వినయ్, చింతపల్లి బాబురావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ పై కాంగ్రెస్ వీరాభిమాని తిరుపతి యాత్ర పూర్తి..!

-రాష్ట్రంలో కాంగ్రెస్, పాలకుర్తిలో యశస్విని రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మొక్కులు

-పాలకుర్తిలో ఎర్రబెల్లిని ఓడించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లేడిసింగం

**పాలకుర్తి, ఏప్రిల్ 04 (ప్రజా గొంతుక )**



జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని తీగారం గ్రామానికి చెందిన

కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని

యువ నాయకుడు తాను కోరిన కోర్కెలు తీర్చినందుకు తిరుపతి కి సైకిల్ యాత్ర పూర్తి చేసి మొక్కులు చెల్లించుకున్నాడు.గత నెల మార్చి 29 తీగారం గ్రామంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూజలు చేసి సైకిల్ యాత్ర ను ప్రారంభించారు.అటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఇటు 40 ఏండ్లుగా (నాటి చెన్నూరు ) పాలకుర్తి నియోజకవర్గంలో రావుల ఆధిపత్యంలో అణచివేతకు గురై అభివృద్ధికి నోచుకోని ఈ పాలకుర్తి ప్రాంతంలో కాంగ్రెస్ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఓడించి చరిత్ర సృష్టించి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా లేడిసింగం మామిడాల యశస్విని రెడ్డి గెలుపొందినందుకు సైకిల్పై ఆధ్యాత్మిక యాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ పై మరియు కాంగ్రెస్ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,యశస్విని రెడ్డి లపై తనకున్న అభిమానాన్ని చాటుకుని ఐలేష్ యాదవ్ శభాష్ అనిపించుకున్నాడు. వేసవి కాలంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా సైకిల్ యాత్ర పూర్తి చేసిన ఐలేష్ యాదవ్ ను ఝాన్సీ రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, ప్రముఖులు,గ్రామస్తులు అభినందించారు.

## మంచి నీటి ట్యాంకులో కోతుల కళేబరాలు



ప్రజా గొంతుక న్యూస్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మునిసిపాలిటీ లో మంచినీటి ట్యాంకులో నీరు తాగడానికి కోతులు ట్యాంకులో దిగి సుమారు 40 కోతులకు పై మరణించడం జరిగినది అట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి పరిశీలన చేయుట జరిగినది వీరితోపాటు మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు

## గుత్తి కోయ గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 4 /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జగ్గారం గుత్తి కోయ గ్రామం. ఇక్కడి ప్రజలు జనావాసాలకు దూరంగా దటమైన అడవుల్లో జీవనం సాగిస్తున్న ఒక తెగ .మీరు సాధారణంగా అడవులపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు మీరు అడవులన్నరకి పోడు సేద్యం చేసి కుటుంబాలను పోషిస్తున్నారు. ఇక్కడ ప్రజల యొక్క జీవనశైలిని వారి స్థితిగతులను తెలుసుకొనడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ ప్రియాంక అలా గుత్తి కోయ గ్రామాన్ని సందర్శించి, ఆ గ్రామ ప్రజలకు అందుతున్న ఉచిత వైద్యం, ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితులు, మౌలిక వసతులైనటువంటి మంచినీటి సదుపాయం,విద్యుత్ సదుపాయం, మరియు గ్రామంలో ఉండే చిన్న పిల్లలకు అందించేటువంటి విద్య, గర్భిణీ స్త్రీలకు కావాల్సిన పౌష్టికాహారం, వారి యొక్క అవసరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ , సిస్టర్ వీరభద్రమ్మ , ఆశా కార్యకర్త జయ పాల్గొనడం జరిగింది.

# కాటా ఇంటికి మంత్రి కొండా సురేఖ నీలం గెలుపుకు కృషి చేయాలని సూచన..

-పార్టీ ఆదేశాలకు అనుగుణంగా
పనిచేస్తానని వెల్లడించిన కాటా..

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 4

పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి వెళ్లారు.

ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ సమావేశమై వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు





కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు

## మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు

# జ్ఞాపకార్థంగా వాటర్ ఫ్రిడ్జ్ వితరణ






ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్సుల్తానాబాద్ స్థానిక

ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషంట్ల సౌకర్యార్థం ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ లు వాటర్ ఫ్రిడ్జ్ నుబఅందజేశారు.

పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే, బీసీ ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల మనిషి స్వర్గీయ బిరుదు రాజమల్లు ఇటీవల మృతి చెందగా రెండో నెల కర్మ సందర్భాన్ని పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థంగా బిరుదు కుటుంబ సభ్యులు అందరూ కలిసి పట్టణంలోని స్థానిక ముప్పై పడగల ప్రభుత్వ ఆసుపత్రికి , దవాఖానకు వచ్చే పేషెంట్లు,ప్రజల దాహార్తి తీర్చేందుకు 80 లీటర్ల

వాటర్ ఫ్రిడ్జ్ ను అందజేశారు.

వాటర్ ఫ్రిడ్జ్ ను ప్రారంభించారు అనంతరం, ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్లు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా బిరుదు రాజమల్లు కోడలు-కుమారుడు, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ మాట్లాడుతూ ,తన తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రికి వాటర్ ఫ్రిడ్జ్ ను ఎండాకాలం దృశ్య ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, అడ్మిట్ పేషెంట్లకు చల్లని నీరు అందించి వారి దాహార్తిని తీర్చడానికి వాటర్ ఫ్రిడ్జ్ ను అందజేయడం చాల సంతోషంగా ఉందని అన్నారు. తన తండ్రి పెద్దపెల్లి నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ,ఆ తర్వాత ఎంతో కృషి చేశాడని, తన తండ్రి అడుగుజాడల్లోనే కుటుంబ సభ్యులమంతా నడుస్తామని, పేదవారి కి ఎ సమస్య వచ్చువ

ప్రతి ఒక్కరికి తమ ఇంటి తలుపు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని, తన తండ్రి ఆశయ సాధన కొరకు నిరంతరం పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బిరుదు సతీమణి బిరుదు సుశీల, కూతుళ్లు ఆల్లులు ఖమ్మం అడిషనల్ ఎస్పీ రాయిళ్ళ సాయిబాబా స్వరూప, ఇంటలిజెన్స్ ఏసిపి శేరి గిరి ప్రసాద్ రత్న కుమారి, బిరుదు శ్రీనివాస్, శ్రీనిధి ,అనిల్ దీప్తి ,బిరుదు సంతోష్,, శ్రీవాణి విద్యా సంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి సుష్మ,కుటుంబ సభ్యులు, బిరుదు అభిమానులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర ప్రభుత్వ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం.

మండలంలోని పనికర యూపీఎస్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు బుధవారం పాఠశాల హెచ్ఎం బి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు పాఠశాలలో విద్యార్థులు ఆర్ రాము, బి మేఘన, బి స్వాతి, అయేషా సిద్దిక, పావని ,బి ఋషి, సిహెచ్ హ్యాపీ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా పనికర పెద్దలు పింగిలి మోహన్ రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బండారు యాకయ్య, హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ,పింగిలి మోహన్ రెడ్డి, బండారు యాకయాలను, శాలువాతో సత్కరించారు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి. అనిత, డి సుకన్య, పి శ్రీధర్, కే వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ హాలియా నల్లగొండ జిల్లా:

అనుముల మండలం,హాలియ మున్సిపాలిటీ పరిధిలో యస్.ఆర్.ఫంక్షన్ హాల్, సాగర్ రోడ్ నందు కత్తి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు కత్తి శివప్రసాద్ రెడ్డి-జాహ్నవి లను ఆశీర్వదించినబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మరియు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి తో పాటు

తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,కత్తి పద్మా రుక్మారెడ్డి,అల్లుల పూజితా శ్రీనివాసరెడ్డి,కత్తి లింగారెడ్డి,మాజీ యంపిపి %ద% మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కోడుమూరి నారాయణ రెడ్డి,షేక్ ముస్తాఫ,గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి,వంగాల భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న.
## మాజీ ఎమ్మెల్యే.కీ.శే.కొత్తకోట దయాకర్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి.



జిల్లా నారాయణపేట:-ప్రజా గుంతుక ప్రతినిధి:- // మక్తల్ // మగనూర్ మండలం వడ్వట్ గ్రామంలో గురు అనంతమ్మా.కీ.శే.నాగప్ప. కుమారుడు మగనూర్ మండలం వడ్వట్ గ్రామం లోని బుక్కమనెమ్మా .నిగప్ప.కుమర్తె .వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించి న మక్తల్ మాజీ ఎమ్మెల్యే కీ.శే..కొత్తకోట దయాకర్ రెడ్డి. తనయుడు .సిద్ధార్థ రెడ్డి. వడ్వట్ మాజీ సర్పంచ్ జీ రవీందర్. ఈడిగ నర్సింలు. కోమటి నాగరాజ్. గురు అంజప్ప. తయప్ప.డబ్బా సాయిలు. గురు శాంతప్ప. తిమ్మప్ప. తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 4 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం..వలిగొండ మండలంలోని నాగారం. నర్సాయిగూడెం లోతుకుంట రెడ్ల రేపాక. లింగరాజుపల్లి. గ్రామాలలో వలిగొండ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి. ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో.జితేందర్ రెడ్డి. ఏపీఎం జానీ. ఆయా గ్రామాల సీసీలు మహిళలు రైతులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని విద్యోదయ గురుకుల విద్యాలయం లో చదువుచున్న విద్యార్థిని విద్యార్థుల ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని కొనియాడారు పిల్లలలో దాగివున్న సృజనాత్మకత ను అలాగే ఆటలద్వారా విద్యనభ్యసించుట ఈయొక్క (ప్లే వే) విద్యాలక్షమని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్లా పారిజాతం, ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎండి షరీఫ్ ,మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు డ్రగ్స్ నిర్మూలన పై అవగహన పెంచాలి




టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్(పేపర్ శ్రీనన్న)

శ్రీ కాకతీయ హై స్కూల్ లో గ్రాడ్యుయేట్ డేలో పాల్గొన్న పేపర్ శీనన్న

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

విద్యార్థులకు చిన్నప్పటి నుండి చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న మంచి చెడులపై, ముఖ్యంగా డ్రగ్స్ పై ఖచ్చితంగా అవగాహన కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ కాకతీయ హై స్కూల్ లో ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ గ్రాడ్యుయేట్ డేలో పాల్గొని విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... షాద్ నగర్ పట్టణంలోని కొన్ని పాఠశాలలు కేవలం వ్యాపార కేంద్రాలుగా మారాయని ధనార్జన ధ్యేయంగా వారి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, విద్యార్థులు చదువుతున్నారా లేదా అని పట్టించుకోవడమే మానేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పాఠశాలలపై త్వరలో దృష్టి సారించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.. విద్యార్థులకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాలను మెలిక తీయవచ్చు అని, నిరంతరం కాకతీయ హైస్కూల్లో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటున్నారని అన్నారు.. ఇలాంటి కార్యక్రమాలతో కాకతీయ హై స్కూల్ కు ముందు ముందుగా ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



నెక్కొండ మండలం అప్పల రావు పేట గ్రామంలో ఊడువుల రాజశేఖర్ కూతురికి సీఎం రిలీఫ్ ఫండ్ 23000 చెక్కును నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు అప్పల్ రావ్ పేట ఉప సర్పంచ్ ఉడుగుల అశోక్ మరియు , గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పని రమేష్ , మాజీ ఎంపిటిసి వెంకన్న, బోళ్ల కుమార్ క్రాంతికుమార్ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఎండాకాలంలో పని దొరకక ఇబ్బంది పడే నిరుపేద కూలీలకు కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఒక గొప్ప వరం లాంటిదని. ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు సూచించడం జరిగింది. మధిర మండలం వంగవీడు గ్రామ పంచాయతీ పరిధిలో రైతులు కూలీలు అందరితో కలిసి రైతుల పొలంలో భూమి అభివృద్ధి కొరకు రాళు ఏరి సదును చేసే పనిలో న్యూస్ రిపోర్టర్ వారితో కలిసి ఉపాధి హామీ పనిచేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎండాకాలంలో పని దొరకక చాలా ఇబ్బంది పడే నిరుపేద కుటుంబాలకు మరియు గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పథకం ఒక గొప్ప వరం లాంటిదన్నారు మరియు రైతులకు కూడా వారి పొలంలో భూమి చదును చేసి రాళ్లు వేరువేయడం వలన పంటలు వేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు సూచించారు. మరియు ఎండాకాలం దృశ్య ఉపాధి హామీ కూలీకి వచ్చే వారికి నీటి సదుపాయం మరియు ఎండ తీవ్రత నుండి కాపాడేందుకు టెంట్లను ఏర్పాటు చేయాలని మేటు కు మరియు పంచాయతీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలో జాబ్ కార్డు పొందని వారు తమ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన పత్రాలను అధికారులకు అందించాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.

# ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం వంగవీడు గ్రామం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. వంగవీడు గ్రామంలో జ్వరాలు ప్రబలిన కారణంగా గ్రామస్తులు ఫోన్ ద్వారా మాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు సూపర్వైజర్లకు ఫోన్ ద్వారా విషయం తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు మరియు మరియు సిబ్బంది అందరూ కలిసి దోమల యొక్క లార్వాను గుర్తించేటందుకు డోర్ టు డోర్ తిరుగుతూ లార్వా సర్వే చేపట్టడం జరిగింది. అలాగే జ్వరాల సర్వే చేసి జ్వర పీడితులను గుర్తించి ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందుకు కారణం వైరల్ ఫీవర్లుగా గుర్తించినారు. ఈ శిబిరం నందు, జ్వరం,బీపీ షుగరు మరియు ఇతర వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే గ్రామస్తులకు పెరుగుతున్న ఎండల తీవ్రత మీద ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది. అలాగే గ్రామంలో డెంగ్యూ జ్వరం కలిగించే టైగర్ దోమలపైన వాటి పెరుగుదల వాటి లార్వా నిర్మూలన పై అవగాహన కలిగించారు. డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు పాటించవలసిన నియమాలు. ప్లాస్టిక్ వాటిలో నీరు నిల్వ ఉంచరాదు. ఇంటి బయట నీరు నిల్వ ఉంచరాదు. కూలర్లలో నీరు నిల్వ ఉంచరాదు. పాత టైర్లలో నీరు నిలువ చేయరాదు. అలాగే డెంగ్యూ వ్యాధి నివారణకు దోమతెరలను ఉపయోగించాలని ఇంటిలో నూలు వస్త్రాలు ధరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాటూరుపేట పిహెచ్సి వైద్య అధికారి హెచ్ వీరబాబు హెచ్ ఈ ఓ శరత్ బాబు హెచ్ ఎస్ భాస్కర్ రావు సిహెచ్ఓ సుభాషిని మరియు ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం సరస్వతి హెచ్ ఎ జి లక్ష్మీనారాయణ ఆశా కార్యకర్తలు పద్మ( వంగవీడు ) సునీత( కృష్ణాపురం) వెంకటమ్మ( బుచ్చిరెడ్డిపాలెం) దివ్య మరియు అరుణ( ఆత్కూరు ) గ్రామ పెద్దలు ఐలూరి సత్యనారాయణ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి భరోసా కల్పించిన గురుకుల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రుల కమిటి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 4



బాలుర గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పేరెంట్స్ కమిటి మృతుని కుటుంబానికి సహాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన కనుకుంట్ల సమ్మయ్య ఇటివలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుమారుడు గురుకుల పాఠశాలలో చదువుతుండగా విషయం తెలిసిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి సూచన ల మేరకు మానవతా దృక్పథంతో బుధవారం ఉపాధ్యాయులు మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం 8వ తరగతి విద్యార్థులు 6500 రూపాయలు పేరెంట్స్ కమిటి 1500 రూపాయలు అందజేశి ఆయన చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ పేరెంట్స్ కమిటి చైర్మన్ దార మధు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ నిజమైన వారసులని ఉపాధ్యాయులను అభివర్ణిస్తూ అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులకు చిన్న వయసులో ఇంత గొప్ప మనస్సు ఉండడం చాల సంతోషం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి గిరిప్రసాద్, బి రాజు, ఓ నవీన్, విద్యార్థులు దార రోహిత్, ఎం వంశిసాయి, పేరెంట్ జిల్లేల్ల శంకర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

వేంసూరు మండలం కందుకూరు గ్రామ వాస్తవ్యులు బూరుగు కిరణ్ కుమార్ శ్రీలత దంపతుల కుమారుడు, రూబీ రోషన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి అక్క రేచల్ జోయ్ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు మొదట కేక్ కట్ చేసి అనంతరం అన్న వితరణ చేసినారు.

రూబీ రోషన్ నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరియు మంచి జ్ఞానం, మంచి ఆరోగ్యము ఇవ్వాలని మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము. అన్న వితరణ కార్యక్రమమును రూబీ రోషన్ పెద్దమ్మ సూదులు గుంట వాణి పాల్గొన్నారు.బూరుగు కిరణ్ కుమార్ శ్రీలత మరియు రేచల్ జోయ్ రూబీ రోషన్ పుట్టినరోజు సందర్భంగా మానసిక దివ్యాంగ పిల్లలకి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అద్దంకి రవికుమార్



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్ రావు శ్రీదేవి దంపతుల కుమారుడు యూత్ నాయకుడు గోపి లహరి ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్. అన%శీ%తరం మధిర పట్టణంలో రెడ్డీ గార్డెన్ నందు జరుగుతున్న రామిసెట్టి సూర్య తేజ విష్ణు ప్రియల వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సైదేశ్వర రావు యూత్ నాయకులు భూక్యా రాంబాబు దర్శి కృష్ణ కత్తి పుల్లారావు పిల్లి శ్రీను సిద్దు నాగ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం







ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, తాసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఏవో విద్యాకర్ రెడ్డి, ఏపీఎం నాగేశ్వరరావులు ప్రారంభించారు. అనంతరం పోచన్నపేట, నారాయణపురం, సాల్వాపూర్, గంగాపూర్, బసిరెడ్డిపల్లిలో ప్రారంభించారు. కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరపై ( ఏ గ్రేడ్ - 2203, కామన్ గ్రేడ్ - 2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమ శాతం (17%) ఉండేలా చూసుకోవాలన్నారు. వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ హారిక ,వెలుగు , సీసీలు కందుకూరి విజయలక్ష్మి, నర్సింలు, తిరుమల, సత్యనారాయణ, ఎమ్మెస్ చైతన్య, ఎమ్మెస్ కార్యదర్శి విజయశాంతి, వివో అధ్యక్షులు, లలిత, ఉమారాణి, కమిటీ సభ్యులు యాదలక్ష్మి, కర్రే లక్ష్మి ,వివో ఏ గంధ మల్ల యాదలక్ష్మి, నారాయణపురం గ్రామ వివో ఏ ఇండ్ల లక్ష్మి, కార్యదర్శి మాసపేట కనకలక్ష్మి, కోశాధికారి కే లావణ్య ,సభ్యురాలు మాసపేట దేవేంద్ర, పోచన్నపేట వివో ఏ సద్ది లలిత ,పంబాల రమ ,శ్రీలత, బాలమణి ,జూకంటి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీరన్నగూడెం గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు



దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్. కాట శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 4

గుమ్మడిదల మండలం వీరన్నగూడెం బొంతపల్లి గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి నవాహ్నిక బ్రహ్మోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు

## మర్రిగూడ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి రాజు గౌడ్



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా కుదభాక్షుపల్లి గ్రామానికి చెందిన బోయపల్లి రాజు గౌడ్ ను నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఇట్టి నియామక పత్రాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పాట్లవత్ రాజేందర్ నాయక్ బుధవారం నాడు రాజు గౌడ్ కు అందజేశారు.ఈ సందర్భంగా బోయపల్లి రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీ గెలుపుకు కృషి చేస్తాన్నని, నాకు సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి మరియు మండల కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## తుక్కుగూడ బహిరంగసభకు భారీగా తరలిరండి



-నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

ఈనెల 6వ తేదీన జరగనున్న ఛలో తుక్కుగూడ "జన జాతర" బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ విచ్చేసి ఎన్నికల మానిఫెస్టోని విడుదల చేయనున్నారని

ఈ సభను విజయవంతం చేసేందుకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లో గల విన్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్బంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ 6న జరగబోయే తుక్కుగూడ "జన జాతర" బహిరంగ సభకుకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ మున్సిపాలిటీ కార్పొరేషన్ల నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సమావేశానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి సొంటిరెడ్డి పున్నారెడ్డి

ఏ బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.అవిజె జేమ్స్ బండి శ్యామ్ గౌడ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యుఐ నాయకులు ఐఎన్టీయుసీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.
ఇరుగు పుల్లారావు







మధిర మండలం అంబారుపేట గ్రామంలో శనగపాటి రామిరెడ్డి నరసమ్మ ల కుమారుడు మహేష్ రెడ్డి, ఐశ్వర్యా ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల నాయకులు నిడమనూరు వంశీ. కర్నాటి శ్రీనివాసరావు ఏడుకొండల అప్పారావు . తదితదారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. అనంతరం కృష్ణాపురం గ్రామంలో పోచే పల్లి శంకర్రావు శ్రీదేవిలా కుమారుడు గోపి లహరి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రామారావు నిడమనూరి వంశీ ఆవుల శ్రీనివాస్ నెల్లూరి విజయరావు పోచేపల్లి సురేష్ నంబూరి శ్రీహరి పవన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న మర్లపాడు గ్రామవాసి రామిశెట్టి సత్యనారాయణ రజనీల కుమారుడు రామిశెట్టి సూర్య తేజ స్వరూపాల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా అమ్రాజ్ భాగ్యలక్ష్మి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అమ్రాజ్ భాగ్యలక్ష్మి నీ, నియమిస్తున్నట్లు జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల ఇన్చార్జ్ నూకల బాల్రెడ్డికి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 20 సంవత్సరాలుగా పార్టీ కోసం, కష్టపడినందుకు గుర్తించి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈదులకంటి వెంకటరెడ్డి, గాలి కృష్ణ, బందారం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ గ్రామంలో విషాదం





ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

ప్రమాదవశాత్తు..శాతవాహన ట్రైన్ తగిలి బండి సురేష్ మృతి.

బోనకల్ గ్రామానికి చెందిన బండి యాకోబు కుమారుడు బండి సురేష్ బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో బోనకల్ మండల కేంద్రంలో గల రైల్వే లైన్ పట్టాలు ఫోన్ మాట్లాడుతూ.. దాటుతుండగా అదే సమయంలో అతివేగంతో వచ్చిన శాతవాహన ఎక్స్ప్రెస్ ప్రమాదవశాత్తు బండి సురేష్ ను తాకటంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

శాతవాహన ట్రైన్ డ్రైవర్ స్థానిక రైల్వే మాస్టర్ కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న రైల్వే సిబ్బంది మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. రైల్వే అధికారులు వెంటనే బండి సురేష్ ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద వార్త తెలియగానే సురేష్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సురేష్ కు స్థానికంగా బోనకల్ మండల కేంద్రంలో అనేకమంది మిత్రులు ఉన్నారు. సురేష్ ఎప్పుడు అందరితో కలిసి మెలిసి తిరుగుతుండేవాడు ఈ పిడుగు లాంటి వార్త అందరిని విషాదంలో ముంచింది

## కొత్త మండల విద్యాధికారిని నియమించాలి



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ మండల విద్యాధికారి గత 6 నెలల కాలం నుండి ఉపాధ్యాయులకు అందుబాటులో లేకుండా మండలంలో షాడో ఎంఈఓ ల పరిపాలన కొనసాగుతుందని తెలంగాణ ప్రోగ్రెసి టీచర్స్ ఫెడరేషన్ ( టిపిటిఎఫ్) బోనకల్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ సీతారామరాజు షేక్ యాకుబ్ పాషా తెలియజేస్తున్నారు. ఆరు నెలల క్రితం జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో బోనకల్ మండల విద్యాశాఖ అధికారినిగా పనిచేసిన ఎంఈఓ ను రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా ఎం ఇందిరా జ్యోతిని నియమించినారు. ఆమెను మెదక్ జిల్లాకు బదిలీ అయినారని అయినప్పటికీ ఆమె గారే నేటికీ మండల విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్నారని ఇక్కడ ఆమె గారి పేరుతో కొంతమంది షాడో( బినామి) ఎంఈఓ గా కొనసాగుతున్నారని దీనివలన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు అన్నారు. ఎంఈఓ అందుబాటులో లేనందున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అకౌంట్స్ ప్రారంభించడంలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురయినారని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో సమావేశాలు కూడా నిర్వహించ లేకపోయారని బోనకల్ మండలంలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండే విధంగా కొత్త మండల విద్యాధికారిని నియమించాలని కోరారు.

## బిజెపి మండల గిరిజన మోర్చా అధ్యక్షునిగా ఆంగోత్ భాస్కర్

ప్రజా గొంతుక / మర్రిగూడ
ప్రతినిధి నక్క సిరియాళ



భారతీయ జనతా పార్టీ మర్రిగూడ మండల గిరిజన మోర్చా అధ్యక్షులుగా సరంపేట గ్రామానికి చెందిన ఆంగోత్ భాస్కర్ ను నియమిస్తూ మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పాట్లావత్ రాజేందర్ నాయక్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంబోతు భాస్కర్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డికి,మర్రిగూడ సీనియర్ నాయకులు యాస అమరేందర్ రెడ్డికి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ కి, మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్ కి మరియు మండల బిజెపి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం ఖుదబక్షపల్లీ గ్రామం భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (%జూ×%) సీనియర్ నాయకుడు రాపోతు ముత్తయ్య కుమారుడు రాజు యాదవ్ అంజలి ల వివాహానికి ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పందుల పాండు గౌడ్, బొడ్డుపల్లీ సైదులు, పగడాల రఘు, కారింగు నర్సింహ, మాదగొని లింగయ్య, బొడ్డుపల్లీ రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఓటే మీ భవిషత్‌ఎసిటిపిఓ సీతారాములు




ప్రజా గొంతుక ఏప్రిల్ 4 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ఐసీడీఎస్ దమ్మపేట ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండల కేంద్రంలో గురువారం మీ ఓటే మీ భవిషత్ అనే కార్యక్రమం జరిగింది.సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ స్వీప్ లో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రాజెక్టు అధికారిని జ్యోతి తెలిపారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని వృద్ధులు,కొత్తగా ఓటు హక్కు కలిగిన యువకులను కలిసి ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు విధిగా తమ ఓటు వినియోగించుకోవాలని,ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న బలాన్ని అందరూ గుర్తించాలని కోరుతూ భారీ ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎ సి డి పి ఓ సీతారాములు,సూపర్వైజర్స్ బి సామ్రాజ్యం,ఆర్ నాగమణి,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## నేడు రైతు దీక్ష ను విజయవంతం చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 4 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో రైతు దీక్ష కార్యక్రమాము.విజయవంతం చేయాలని. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. నకిరే కంటి. మొగులయ్య. గురువారం. మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కేంద్రంలో మాట్లాడుతూ అన్నారు.అదేవిధంగా ఈ నెల 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ కృష్ణ దంతర్ సత్తయ్య ఏలే.చంద్రశేఖర్ లోడ లింగస్వామి కందుల తానేష్ దయ్యాల వెంకటేష్ గంగాధరి దయాకర్ దోగుపర్తి సంతోష్ మంద నరసింహ అప్పిశెట్టి సంతోష్ కొంతం రామచంద్రం మందాడి రంజిత్ రెడ్డి మందుల నాగరాజు సంతోష్ బర్ల మల్లేష్ దంతురు అరుణ్ ఎల్లంకి మురళి తదితరులు పాల్గొన్నారు

## మాజీ సైనికుని కూతురు వివాహానికి తోటి మాజీ సైనికుల చేయూత



**- 20 వేల ఆర్థిక సహాయం అందజేత**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లాలో మాజీ సైనికుని కూతురు వివాహనికి హాజరైన తోటి మాజీ సైనికులు ఐక్యంగా నిలిచి ఆర్థిక సహకారం అందించి చేయూతనందించారు.గురువారం జనగామ జిల్లాలో మాజీ సైనికులు ఎన్.నరేందర్ కూతురు వివాహం జరిగింది.తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,జనగామ జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రి అసోసియేట్ ప్రోపెసర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఆధ్వర్యంలో వివాహ కానుకగా 20 వేలు అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.దేశ రక్షణ కోసం సరిహద్దు బార్డర్లలో వీరోచితమైన పోరాటం చేసిన మాజీ సైనికులు వీరు ఒక అసోసియేషన్ గా ఏర్పడి,రాష్ట్ర స్థాయిలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు.ముఖ్యంగా జనగామ జిల్లాలో ఉన్న మాజీ సైనికుల అభివృద్ధి సంక్షేమంలో భాగంగా కూతుర్ల వివాహం జరిగితే తప్పకుండా జిల్లాలోని ప్రతి మాజీ సైనికుడు విధిగా ఒక్కోక్కరు 1000 రూపాయల చొప్పున జమా చేసి అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు.అందులో భాగంగానే ఆర్థిక సహాయం అందించామని, జిల్లాలో ఇది తొలి ఆర్థిక సహాయం అందించిన కార్యక్రమమని సి.హెచ్. రవీందర్ రెడ్డి తెలిపారు.

# సెయింట్ మేరీస్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హని కిడ్స్ కేజీ గ్రాడ్యు యేషన్ డే వేడుకలను తుమ్మ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులు సెంట్ ఆల్ ఫోన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాథర్ టి. సంతోష్ హాజరయ్యి చిన్నారులకు గ్రాడ్యు యేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ

కార్యకమంలో ముందుగా గ్రాడ్యు యేషన్ పొందేటప్పుడు ధరించే ప్రత్యేక దుస్థులను చిన్నారులకు ధరింపచేసి బ్యాండ్ మేళాలతో కేజీ సెక్షన్ నుండి ప్రైమరీ స్కూల్ వరకు అట్ట హాసంగా తీసుకొని వచ్చి ప్రత్యకంగా ఏర్పాటు చేసిన స్టేజీ వద్ద సన్మానించి గ్రాడుయేషన్ సర్టిఫికెట్లు ఫాథర్ టి. సంతోష్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాథర్ టీ.సంతోష్ మాట్లాడుతూ, ముందుగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఓపికతో తీసుకొచ్చి నందుకు అభినందించారు. కిండర్ గార్డెన్ నుండి ప్రైమరీ స్కూల్ కి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు మొత్తం 109 మంది చిన్నారులను ప్రైమరీ కి పంపినట్లు పేర్కొన్నారు. చిన్నారులు విత్తనాలు లాంటి వారని సెయింట్ మేరీస్ పాఠశాల అనే భూమిలో నాటారని ఎంత పెద్ద చెట్టు ఆయన వేరు ముఖ్యం అని ఆ వేరు బలంగా ఉన్నప్పుడే చెట్లు బలంగా దృడంగా ఎదుగుతాయని వివరించారు. ప్రస్తుతం చిన్నారులు మంచి వేరుని సాధించారని, ఇకముందు ప్రైమరీ స్కూల్ కి వెళ్లి మంచి చెట్టుగా ఎదిగి రేపటి పౌరులుగా ఎదగటానికి మొదటి అంతస్థు ఎక్కుతున్నందుకే ఈ గ్రాడ్యుయేషన్ డే అని పేర్కొన్నారు. నేడు గ్రాడ్యుయేషన్ పొందుతున్న విద్యార్థులు అందరు మేము బడికి పోము అని ఏడ్చినవారే అని, ఇప్పుడు చూడండి వారందరు సంతోషంగా ముందు స్కూల్ కి వస్తున్నారని అభినందించారు. ఇందుకు పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల వాతావరణమే కారణం అని కొనియాడారు. వేరు బలంగా ఉన్నట్టి చిన్నారుల మెదడు నిండా దయ, మంచి,చేడు, ప్రేమ, జాలితో పాటు మొదటి అక్షర జ్ఞానం పూర్తిగా నింపామని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఫాథర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ,ఎక్కవ మంది వ్యవసాయ దారులు ఉన్నారు. కాబట్టి కూరగాయాలతో ఒక పిల్లాడికి వండి పెడితే హాయిగా భోజనం చేసి పడుకుంటాడని, అదే కూరగాయలు







పండించడం నేర్పిస్తే జీవితంలో పైకి ఎదగడంతో పాటు పది మందికి పనికల్పిస్తాడని ఉద్భోదించారు. అదేవిధంగా చిన్నారులను మన పాఠశాలలో తయారు చేస్తున్నామని చెప్పు కోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అడిపాడి ఉల్లాసంగా, ఉత్సాహంగా కేరింతలతో పలువురిని అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాథర్ వినయ్ లతో పాటు కేజీ సెక్షన్ టీచర్లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఆయాలు, చిన్నారుల తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నా బలమంతా కార్యకర్తలే... దేవరకొండ శాసన సభ్యులు శ్రీ బాలు నాయక్





ప్రజా గొంతుక ఏప్రిల్ 4 ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

డిండి(గుండ్లపల్లి) మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక క్లబ్ ప్రాంగణంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా ఎన్నికల్లో కార్యకర్తల శ్రమ ఫలితమే నా గెలుపు అన్నారు. ఈ ఎన్నిక మీకు రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, సింగల్ విండో, వార్డ్ మెంబర్ లతో సహా గెలిచే ఎన్నిక అని అన్నారు, అందుకు అందరూ రాత్రి పగలు శ్రమించి, భారీ మెజారిటీతో రఘువీర్ రెడ్డి ఎంపీగా గెలిపించలగరు అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.దేవరకొండ ప్రాంతాన్ని సాగునీరు అందించడమే నా చిరకాల కోరిక అని అన్నారు.రెండున్నరేళ్లలో దేవరకొండ ప్రాంతాన్ని కాలువల ద్వారా సాగునీరు అందించేలా నేను మాజీ మంత్రి వర్యులు జానా రెడ్డి పని చేస్తున్నాం అని అన్నారు.నాకు బలగం అంత మీరే కావున మరికొన్ని రోజుల్లో జరగబోయే ఎన్నికల సంగ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి రఘువీర్ రెడ్డి అండగా నిలబండేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు సిద్ధమేనా... అని ఎమ్మెల్యే అన్నారు.

పార్టీ పొత్తులతో కెసిఆర్.... ప్రజలే బలగం అని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని సంకల్పం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రతి కార్యకర్తలు ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ...మనం పాలకులం కాదు ... సేవకులం.భవిష్యత్తులో మరిన్ని అభివృధి చేసుకుందాం అన్నారు.

## రామకృష్ణాపూర్ యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ పేద ఆడపిల్లల పెళ్లిలకి.ఆర్థిక సహాయం





ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణా యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివాహ ఖర్చులకి.నిరుపేద కుటుంబాలకి. గురువారం ఆడపిల్లల అమ్మాయిల తల్లిదండ్రులు ఆవునూరి శంకరమ్మ-బ్రహ్మయ్య కుమార్తె రమ్య శ్రీ వివాహ్ ఖర్చులకి వారి కుటుంబ సభ్యులకి 10,000రూపాయలు ఆర్థిక సహాయం అలాగే ఆర్కె4 గడ్డ నివాసి జమ్మిశెట్టి శంకరమ్మ సురేష్ ల కుమార్తె రమ్య వివాహానికి నల్ల కోటమ్మ లక్ష్మయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా.5500రూపాయలు 25 కేజీల బియ్యం ఇతర.డోనేషన్స్ ద్వారా వచ్చిన ఆ సహాయాన్ని అందజేసినారు ఈ కార్యక్రమంలో.యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి, సలహాదారు బింగి శివకిరణ్ ఆర్నే సతీష్ సంగ రవి పాల్గొన్నారు.

## వాహనాల వేలంపాట




ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్,సుల్తానాబాద్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వేలంపాట (ప్రొహిబిషన్ %డ% ఎక్సైట్పేషన్) సుల్తానాబాద్ నందు తేది: 06.04.2014 శనివారం రోజున ఉదయం : 9 గం?లకు కలదు . కావున ఆసక్తి గలవారు అధిక సంఖ్యలో పాల్గొనగలరని (ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ సుల్తానాంబాడ్ ఇన్స్పెక్టర్ రాథోడ్ గురునాథ్ తెలియచేశారు.

## వానాకాలం 2023-24 సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలి



**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

వానాకాలం 2023-24 సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం జిల్లాలోని ఓబులాకేశవపుర్ గ్రామంలోని మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్(బాయిల్డ్ రైస్ మిల్లు),ధాన్యమిత్ర రా రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24కు సంబంధించి దిగుమతి అయిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన రోజూవారీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే యాసంగి 2023-24కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం నిల్వ చేసేందుకు గాను గోదాముల్లో సరిపడా స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%ఖీజ×%)కు సీఎంఆర్ బియ్యాన్ని తరలించే విధానాన్ని,గన్నీ బ్యాగుల గురించి ఆరా తీశారు.ఈ పరిశీలనలో ఆయన వెంట డీసీఎస్ఓ రోజా రాణి,డీఎం సీఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# ప్రత్యేక పూజలు నిర్వహించి అడుగుపెట్టిన శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్





ప్రజా గొంతుక /మహబూబాబాద్/ ఏప్రిల్/ 4

మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళి నాయక్ , వారి సతీమణితో ,%ణతీ%,,ఉమా మురళి నాయక్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో అడుగుపెట్టి వేద పండితులతో ముస్లిం సోదరులతో క్రిస్టియన్ పాస్టర్లతో అంగరంగ వైభవంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు , నా మానుకోట నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రతి కార్యకర్త ప్రజలు నిత్యం ఈ క్యాంపు కార్యాలయంలో ఎప్పుడైనా సరే ప్రజలు వారి యొక్క సమస్యలను తెలుపవచ్చని నిత్యం వారి యొక్క సేవలో అభివృద్ధి బాటలో నడుస్తానని వారిని నడిపిస్తానని వ్యాఖ్యానించారు

ఈ పూజా కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు జిల్లా నాయకులు సీనియర్ కార్యకర్తలు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు అనుబంధ సంఘాలు బంధుమిత్రులు ఆత్మీయులు వివిధ సంఘాల నాయకులు అధిక అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....



## కడియం ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

ప్రజా గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి,స్దానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి మరియు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సిరిపురం గ్రామ మాజీ వార్డ్ మెంబర్స్ బస్వగాని శీను,మల్లేష్, విజయ డైరీ చైర్మన్ కొత్త స్వామి,వినోద్,మాజీ ఎంపిటిసి మీసాల కృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.వారి వెంట సిరిపురం ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎవరు నకిలీ!!!

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్:

ఈమధ్య ఓ టీవీ చానల్లో టి ఎస్ ఎం సి నూతన ఎన్నికైన కార్యవర్గం " నకిలీ" లను ఏరిపారేయాలని కంకణం కట్టుకున్నామని....అందులో ఆర్.ఎం.పి / పి.ఎం.పి లే ప్రధానం అన్నారు. ఆర్.ఎం.పి / పి.ఎం.పి లు ఎలాంటి చికిత్స చేయకూడదు అంటూనే ప్రథమ చికిత్స చేయవచ్చని చెప్పడం అభినందనీయమే.అసలు నకిలీ అంటే ఎవరు ఒరిజినల్ కు జెరాక్స్ నకిలీ యే కదా.మరి నకిలీ ఎలా పుట్టుకొస్తది." మీరు నేర్పిన విద్యయే కదా..వైద్యశాస్త్రం సింప్లిఫై అయిన ఈ రోజుల్లో 7,8 సంవత్సరాలు కఠోరశ్రమతో చదివినా వైద్యం సక్రమంగా అందించలేక పోతున్నారట పాపం..నిజమేనా??? స్టెరాయిడ్లు, హెచ్ వన్ యాంటీ బయోటిక్స్ , రెండేసి పెయిన్ కిల్లర్స్ ,రెండేసి యాంటాసిడ్స్ రాస్తున్నదెవరు?? రోగిని అష్ఠవిద పరీక్షచేయకుండా ,కేవలం నాడీ పరీక్ష చేయకుండా,కొందరైతే రోగి మొహంకూడా చూడకుండ మందులు రాస్తున్నదెవరు?? విపరీత యాంటిబయోటిక్ వినియోగం వల్ల (మందులు లేక )దాసరి నారాయణరావు గారు చనిపోలేదా.మరి అమర గాయకుడు శ్రీ ఎస్పీ బాల సుబ్రమణ్యం గారు ఎలా చనిపోయారు?వీళ్లేమైనా ఆర్.ఎం.పి / పి.ఎం.పి ల దగ్గర చూపించుకున్నారా!! లేదే?? ఆర్.ఎం.పి/ పి.ఎం.పి లంటే కొన్ని సంవత్సరాలు ఓ క్వాలీఫైడ్ దగ్గర పనిచేసి అక్కడ గడించిన అనుభవంతో వైద్యం చేస్తారు.ఇది గతంలో ఖచ్చితంగా అమలయ్యేది.మరి నేడు...కరోనా పుణ్యమాయనీ,సామాజిక మాధ్యమాల పుణ్యమాయని ఇంటర్నెట్ ఆపరేట్ చేయగలిగిన ప్రతివ్యక్తి డాక్టరే!!?? యూట్యూబ్ చూడడం,లేదా గూగులమ్మను అడగడం...నేరుగా మందుల షాపుకెళ్లడం మందులు తెచ్చుకోవడం.డాక్టర్ చీటి లేకుండా మందులు అమ్మరాదు...అది...నేరం....మరి ఓవర్ ద కౌంటర్లో హెచ్ వన్ డ్రగ్స్ తో సహా అన్నీ అమ్మేస్తున్నారే..,మరి తప్పెవరిదీ??? చాలా మెడికల్ షాపుల్లో కెమిష్టులే ఉండరు..ఇక్కడ తప్పెవరిది?? హాస్పిటల్ ఉండాల్సిన వస్తువులు ఇళ్లల్లో దర్శనమిస్తున్నాయే!!! ఉదా: బిపి ఆపరేటర్లు,నెబులైజర్లు,గ్లూకోమీటర్లు...మరి అవి ఎక్కడుండాలి...?? ఇళ్లలో ఉంటే టెన్షన్స్ పెరిగి రోగాలు పెరగవా?? జలుబు చేస్తే చాలు సిట్రిజిన్ వేసుకోవడమే!! జ్వరం వస్తే పారాసెటమాల్ వేసుకోవడమే. పోనీ జలుబుకు మందులున్నాయా??? వైరల్ రోగాలకు మందులున్నాయా??? లేనపుడు టీవీల్లో ప్రచారం చేయడమెందుకు??ప్రజాఆరోగ్య రక్షణ వైద్యులందరి భాధ్యత.అదివృత్తిధర్మం. మరి ఆవృత్తిధర్మం నేడుపాటిస్తున్నారా!!?? బిపి పరీక్ష మొదటి సారి చూడంగానే ప్రోటోకాల్ పాటించకుండా స్టాటిన్స్ రాస్తున్నదెవరు...వీటిమూలంగా మధుమేహం వస్తుందికదా. మరి తెలిసీ తప్పుచేస్తున్నదెవరు. ఆర్.ఎం.పి / పి.ఎం.పి /బీఎంపీవా లంటే నకిలీలు కాదు. ఎంబీబీఎస్ లు, ఎమ్మెస్ ఎండీ ల చేత తయారుచేయబడ్డ వృత్తిదారులు. గ్రామీణ వైద్యులు, ప్రాథమిక వైద్యుల మని కాకుండా లేని(ఎంబీబీఎస్)డిగ్రీ చదివామని బోర్డ్ పెట్టుకున్నవారు నకిలీ వైద్యులు కానీ పై వైద్యులు ఎవరూ నకిలలీలుముమ్మాటికీ కాదు పైగా ప్రస్తుతం 429 జీవో ప్రకారం 221 వ్యాధులపైన, 14 వార్డులలో జిల్లాప్రధానవైద్యకేంద్రాలలో శిక్షణ పొందియున్నారు.ఏవ్యవస్థలోనైన లోపాలుంటాయ్ ...వాటికారణాలు తెల్సుకుని,వాటిని సరిదిద్దాలి.మనిషి శరీరం అంతుపట్టని నిగూడ రహస్యం...దీనినిఅర్థం చేసుకోవడం అంతసులువుకాదు.మనిషి –మనిషికి భిన్న శరీరం,రోగలక్షణం ఉంటుంది.ఒక్కోసారి తలపండిన వైద్యులే రోగనిర్ధారణ చేయడం సాధ్యం కాదు. కడుపులో పుళ్ళు,కిడ్నీలు చెడిపోతున్నాయ్ అన్నారు.దీనికి అసలైన కారణం మారిన మనిషి జీవన విదానం ఒకటైతే ,విచక్షణా రహితంగా నేరుగా మందులు కొనుక్కొని వాడేయడం.పెయిన్ కిల్లర్స్ తో నీటినీ సరిగా తీసుకోకపోతే అక్యూట్ రీనల్ ఫెయిల్యూర్ జరుగుతుంది.ఇది సహజంగా జరిగేదే ...దీనికి తోడు కూల్ డ్రింక్స్ మరింత ప్రమాదకరం..బేకరీ ఐటమ్స్ ...ఒకటేమిటి అయిన చెత్తాచెదారం తిని రోగాలు వస్తుంటె ఆర్.ఎం.పి /పీఎంపీ ల పై బడి ఏడవడం ఎందుకు.సరే మీరు చేస్తున్నదే సక్రమమైన వైద్యం అనుకుందాం...మరి డాక్టర్ ...డాక్టర్ కి రోగనిర్ధారణలో తేడాలెందుకుంటాయ్ ..,!!? ఇచ్చే ట్రీట్ మెంట్ లో తేడా ఎందుకుంటుంది?? మరి రోగికి బాగచేయక పోతె అతనికి ఏమితెలియనట్టేనా??అతను వైద్య పట్టా పుచ్చుకోలేదా?? మరి అతనిని "నకిలీ" అందామా?? ఆర్.ఎం.పి / పి.ఎం.పి / ల పై తప్పుడుగా ప్రచారం చేసేవారు,దానిని ప్రమోట్ చేసేవారు ఒక్కక్షణం మనస్సు పెట్టి ఆలోచించాలి.గతంలో ఇన్ని రోగాలు లేవుకదా...మరి నేడు ఇన్ని జబ్బులు ఎలావచ్చాయ్ ప్రతిముగ్గురిలో ఒకరాకి బీపీ ,ప్రతి 5గురిలో ఒకరికి మధుమేహం ఎలా???వీటికి ఆర్.ఎం.పి / పి.ఎం.పి లే కారణమా!!! బోర్ కమిటీ ఏంచెప్పింది... ఇనాగ్రేషన్ ఆఫ్ ప్రివెంటివ్ ప్రమోటివ్ అండ్ క్యూరేటివ్ హెల్త్ సర్వీసెస్ ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఇన్ రూలర్ అని కదా...మరెందుకు ఆ దిశగా ప్రయత్నం చేయలేదు. ప్రజలకు...వైద్యం,న్యాయం,విద్య ఉచితంగా ఇస్తే చాలు...మరి ఆ దిశగా ఏ రాజకీయ వ్యవస్థ పనిచేస్తుంది. ఓటుకోసం,అధికారంకోసం, పనిచేస్తున్న ఈ రోజుల్లో??మీడియా అంటే ప్రజాపక్షం..ప్రజలకోసం ..ప్రజారోగ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆర్.ఎం.పి / పి.ఎం.పి లను విమర్శించడం కాదు.వైద్యుడంటే దైవంతో సమానం...రోగికి రోగం నయంచేయాలి కానీ రూక కోసం వెంపర్లాడకూడదు. తానుతయారు చేసిన ప్రమిదనే విమర్శిస్తే తనను తాను కించపరచుకున్నట్టే...కొందరన్నట్లు మోసగాళ్లను అరికడదాం...శాస్త్రవిజ్ఞానం పెరిగేకొద్దీ...రోగాలు పెరుగుతున్నాయ్ (తరగాలికదా.,.)....అదీ ముఖ్యంగా భారతదేశం లోనే...మెడికల్ మాఫియాకు టార్గెట్ ఇండియానే...భారతీయులందరూ ఆలోచించాలి...మనవైద్యం ఏమిటీ...గతంలో లేని రోగాలు ఇప్పుడెందుకు తయారవుతున్నాయ్ ...అని.మనకు కావాల్సింది...సైడ్ ఎఫెక్ట్ లు లేని రోగనిర్ధారణ జరిగిన వైద్యం.లక్షణాల రోగం కోసం లక్షలు ఖర్చుచేయడం కాదు. ఆర్.ఎం.పి / పి.ఎం.పి వ్యవస్థ ఈనాటిది కాదు..చరక,సుశ్రుత,వాగ్భట,గంగాధర లాంటి వైద్యపండితులున్న వేదకాలం నుంచి ఉంది.అది తెల్సుకుని ఆర్.ఎం.పి / పి.ఎం.పి ల పై అవాకులు ,చవాకులు పేలకుండా...లోపం ఎక్కడుందో దానిని సరిచేసి "ప్రజాఆరోగ్యం లో ప్రజల పక్షాన,ప్రజాసంక్షేమం కోసం పాటుపడాల్సిందిగా ...మరొక్కసారి ఆర్ ఎమ్ పి /పి ఎమ్ పి లను "నకిలీ"లు అని ఉచ్చరించవద్దని ...నమస్సులతో ..నాగిశెట్టి.రవి. ఎడిటర్ అండ్ పబ్లిషర్ "వాయిస్ ఆఫ్ రూరల్ డాక్టర్స్ "

TELANGANA RMP, PMP, CP, AND EP ASSOCIATION
FIRST AID & HEALTH PROVIDERS
Reg. No. 218

## షీ టీం పనితనానికి అరుదైన

## గౌరవం, సిపి ఛాంబర్ లోకాఫీ విత్ షీ టీమ్ మెంబర్స్.






ప్రజా గొంతుక న్యూస్/రామగుండం

మౌనంగా ఉండొద్దు..ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం, మహిళల రక్షణ కోసమే షీ టీంలు సీపీ రామగుండం.

మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ తెలిపారు.

గురువారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల షీ టీంల సభ్యుల పని తనానికి గౌరవం గా సీపీ తన కార్యాలయం కూర్చోపెట్టి

కాఫీ విత్ షీ టీమ్ మెంబర్స్.

ప్రోగ్రాం నిర్వహించి, పని తీరు అభినదించి, వారు మహిళల, విద్యార్థుల రక్షణ కోసం చేస్తున్న చర్యలు, అవగాహన కార్యక్రమాలు, భవిష్యత్తు లో మహిళల రక్షణ కి చేయవలసిన కార్యక్రమాలు పై సీపీ సమీక్ష సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త గా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విధ్యార్ధినిలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు ఏలాంటి సమస్యలు ఉన్నా ఎవరూ మౌనం ఉండకుండా నేరుగా షీ టీమ్స్కు ఫిర్యాదు చేయాలి. డయల్ 100 లేదా రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700 కు లేదా నేరుగా షీ టీమ్స్కు కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ వేదికల మీదుగా కూడా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం అని సీపీ తెలిపారు.

షీ టీం సభ్యులకు సీపీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

ఈ సంవత్సరం నుండి కమీషనరేట్ పరిధిలో 205 అవగాహనా సదస్సు లు, 690 హాట్ స్పాట్స్ విజిట్, ఈవ్ టిసింగ్ పాల్పడుతున్న 22 మంది ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని, 18 ఫిర్యాదులు రాగా 04 ఎఫ్ ఐ ఆర్ కేసులు, 11 ఈ-పెట్టీ కేసులు నమోదు చేశామన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులను ఇబ్బందిలకు గురి చేస్తున్న 22 మంది ని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని వారి వద్ద నుండి 10 బైక్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అందులో 13 మంది మైనర్లు ఉండగా వారి తల్లితండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపెల్లి షీ టీం ఇన్చార్జి ఎస్ఐ రాజేంద్రప్రసాద్ మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమా, పెద్దపెల్లి ,మంచిర్యాల జిల్లాల షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ !

-: కాంగ్రెస్ పార్టీలో చేరిన తరిగొప్పుల మండల సీనియర్ నాయకులు జొన్నగొని కిష్టయ్య

తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్ :

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. తరిగొప్పుల మండల్ అక్కరాజపల్లి మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జొన్నగోని కిష్టయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరిగొప్పుల మండల్ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి,కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో కిష్టయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరితోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.



## నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన రెయిన్బో యూత్ అధ్యక్షులు అంకం రాజు




తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

అక్కరాజుపల్లి గ్రామం లో రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల వికాస వాటర్ ప్లాంట్ గది నిర్మాణం మరియు కొత్త ప్లాంట్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. గురువారం రోజున బాల వికాస సీనియర్ మేనేజర్ కందుల ప్రతాప్ రెడ్డి మరియు రెయిన్బో యూత్ అధ్యక్షులు అంకం రాజు, ఉపాధ్యక్షుడు జొన్నగోని రవీందర్ చేతుల మీదుగా ప్లాంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ వీరేందర్ నర్సిహారములు ఆనందం బాల వికాస కమిటీ ఉపాధ్యక్షలు కందారపు సంపత్ సభ్యులు కేశం రమేష్ విద్యాసాగర్ తాటి శ్రీనివాస్ భోగం అనూప్ హరిప్రసాద్ రాజ్ కుమార్ తరుణ్ అక్తర్ బండ రాజు యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం రాజు మాట్లాడుతు.. దాతలందరికి ధన్యవాదములు తెలిపారు.




## ఆదిమల్లికార్జున స్వామి ఆలయంలో..

### -ధ్వజ స్థంభ పునఃప్రతిష్ట...

కోహెడ ఏప్రిల్.04 (ప్రజా గొంతుక):-

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం మైసంపల్లి గ్రామంలో.. ప్రసిద్ధిగాంచిన, ఆదిమల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని, యాదవ సంఘం సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుండి ప్రత్యేక హోమం కార్యక్రమాలు, పూజలు, ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు. మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామిని, వర్షాలు సమృద్ధి కురిసి పాడి పంటలు బాగుండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈ నెల 7, 8న మల్లికార్జున స్వామి పట్నాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ యాదవ సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు, బండి కుమార్ కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేశారు. మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఇట్టబోయిన రమేష్, ఉపాధ్యక్షుడు ఎల్లబోయిన రాజు, కార్యదర్శి సిద్దుల మహేష్, కుల పెద్దమనిషి పోలేని బాలయ్య, కార్యవర్గ సభ్యులు ఇట్టబోయిన సంపత్, నరాల సంతోష్, దొంతరవేని అంజయ్య, బండి మల్లయ్య, ఉడత బాలయ్య, బైరి పోశయ్య, భక్తులు బండి మల్లయ్య, లక్ష్మణ్, నరేష్, ఇట్టబోయిన కుమార్ తదితరులున్నారు.



## పల్లా రాజేశ్వర్ రెడ్డి ని వెంటనే బర్తరఫ్ చేయాలి

– జనగామ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని కాలరాసి వక్రమార్గాన ప్రత్యర్థి పార్టీల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి ఎన్నికల్లో గెలిచానని చెప్పుకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని జనగామ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ప్లకార్డు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్రజాస్వామ్యమైన పద్ధతిలో ప్రత్యర్థుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి భావ ప్రకటన స్వేచ్ఛను దొంగతనంగా దొంగిలించి రాజ్యాంగాన్ని విరుద్ధంగా గెలిచినటువంటి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని తొమ్మినదిన్నర సంవత్సరాలు పరిపాలించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు వారి కుమారుడు,వారి కూతురు,వారి అల్లుడు తర్వాత నాలుగో నంబరుగా పరిగణించే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల నంబర్లను ట్యాప్ చేసి దొంగ పద్ధతిలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.వెంటనే ఎన్నికల్లో ప్రత్యర్థుల నెంబర్లను ట్యాపింగ్ చేసి మోసానికి పాల్పడ్డ పల్లా రాజేశ్వర్ రెడ్డి పై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకొని అనర్హత వేటు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరావు,జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి,పీఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,మేడ శ్రీనివాస్,బొట్ల నర్సింగరావు,కాగితపురం మహేందర్ రెడ్డి,ధర్మ గోవర్ధన్ రెడ్డి,రంగరాజు ప్రవీణ్ ,చెంచారపు కరుణాకర్ రెడ్డి,సుంకరి శ్రీనివాస్ రెడ్డి,జనగామ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి ,బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి,కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్,16వ వార్డు కౌన్సిలర్ గాదేపాక రామచందర్,మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జాఫర్ షరీఫ్,రంగు రవి,వేముల



మల్లేశం,జాయ మల్లేష్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కాముని జయ శ్రీనివాస్,దూడల సిద్ధయ్య గౌడ్, గోధల వంశీధర్ రెడ్డి,నిడిగొండ శ్రీనివాస్,జంగిటి నరేష్,గాజే అనిల్,రెడ్డబోయిన రవీందర్,వల్లల మల్లేశం,పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు,సుదగాని కృష్ణ,శివరాత్రి కుమార్,గొలుసుల దుర్గేష్,కట్ట కృష్ణ,

పట్టణ వార్డు అధ్యక్షులు మోతే జనార్ధన్ ,కందడి సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, గాదేపాక ప్రసాద్, మిద్దెపాక స్టాలిన్,అజీమ్,బోరెల్లి సిద్ధులు,మహిళా నాయకురాలు విజయలక్ష్మి,మైనార్టీ నాయకురాలు మున్ని బేగం,బృంగి భాస్కర్,బీర్ల సత్యనారాయణ,ఎలగందుల వెంకటేష్,చింతకింది నరేష్,ఇస్మాయిల్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మోడీతోనే కులవృత్తుల వారికి అనేక ఆర్థిక సహాయం






### -ఎన్నికల ప్రచారంలో.పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్.

మంచిర్యాల జిల్లా గురువారం.చెన్నూరు పట్టణ లో ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థిఎంపీ గోమాస శ్రీనివాస్ ,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ తో కలిసి వ్యాపారస్తులతో.షాప్ టు షాప్ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో చాలా రకాల కుల వృత్తుల వాళ్ళు ఉన్నారని వారి వృత్తిని వారు చేసుకుంటూ గౌరవంగా జీవిస్తున్నారని అలాంటి కులవృత్తుల ద్వారా ఆత్మ గౌరవంగా బ్రతికే ప్రజలకి కేంద్ర ప్రభుత్వం అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి కుల వృత్తులను ప్రోత్సహిస్తుందని, వారి అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.

పెద్దపల్లి పార్లమెంట్లో ఆర్ ఎఫ్ సి ఎల్ లాంటి కర్మాగారాన్ని పునరుద్ధరణ చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినటువంటి ఘనత నరేంద్ర మోడీ ది అన్నారు.మే నెలలో జరిగే లోక్ సభఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నరేంద్ర మోడీ కి పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని బహుమతిగా ఇవ్వాలని ప్రతి ఓటరును అభ్యసించారు.ప్రచారంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర్లు గౌడ్, చెన్నూరు అసెంబ్లీ కన్వీనర్ రమేష్ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన దుర్గం అశోక్ మండల పట్టణ బూతు స్థాయి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### పదేళ్లు అధికారంలో ఉండి ఫోన్ ట్యాపింగ్‌తో

## సంబంధం లేదంటారా?: భట్టివిక్రమార్క

హైదరాబాద్: పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్‌తో మాకేం సంబంధం అంటారా? అని బీఆర్ఎస్ నేతలపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. పదేళ్లు పాలించారు కాబట్టి ఈ వ్యవహారంలో వారికి బాధ్యత ఉంటుందన్నారు. దేశ భద్రత కోసం, ఉగ్రవాదులను పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ చేస్తారన్నారు. కానీ ప్రతిపక్ష నేతలను నిర్వీర్యం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారా? అని ధ్వజమెత్తారు. ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఏం మాట్లాడుకుంటున్నారు? వ్యాపారులు ఏం మాట్లాడుకుంటున్నారు? అధికారులు ఏం మాట్లాడుకుంటున్నారు? జడ్జిలు ఏం మాట్లాడుకుంటున్నారు? ఇలా



అందరి జీవితాల్లోకి %ా% వంటగదుల్లోకి %ా% బెడ్రూంలలోకి వెళ్లి చూస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పౌరుల భద్రతకు పెను ప్రమాదమన్నారు. మీ రాజకీయ, వ్యక్తిగత అవసరాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేశారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత సమాచారం ఎలా వచ్చిందో విచారణలో తేలుతుందన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారన్నారు.

## చేరికలతో పుంజుకుంటున్న కాంగ్రెస్



## -బచ్చన్నపేటలో బి ఆర్ ఎస్ పార్టీకి షాక్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేష్, కొడవటూర్ మాజీ ఉపసర్పంచ్ మల్లం శ్రీశైలం ఆ పార్టీకి రాజీనామా చేసి, జనగామ ఇంచర్జ్,డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు అల్వాల ఎల్లయ్య, ఈదులకంటి వెంకట్ రెడ్డి, బందారం క్రాంతి కుమార్, కొడవటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం శ్రీను, ప్రధాన కార్యదర్శి పాకాల చిరంజీవి, నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల రాములు,గ్రామ నాయకులు భాస్కర్ రెడ్డి, తిరుపతి,బాబు, శ్రీకాంత్, హరి కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ.కోటి పైన ఇళ్లకే డిమాండ్



- 40 శాతం అమ్మకాలు వాటివే
- ప్రధాన నగరాల్లో తీరు
- టాప్3లో హైదరాబాద్
- నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్

**హైదరాబాద్: దేశంలో నివాస అమ్మకాల్లో కొత్త ట్రెండ్ మొదలయ్యింది. రూ.కోటి పైబడిన ఇళ్లకు అనుహ్యంగా డిమాండ్ పెరిగింది. ప్రస్తుత ఏడాది మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో దేశంలోని బెంగళూరు, ఎన్‌సిఆర్, హైదరాబాద్, ముంబయి, పూణె, చెన్నరు, అహ్మేదాబాద్, కోల్‌కత్తా తదితర ఎనిమిది పలు ప్రధాన నగరాల్లోని అమ్మకాలు, కొనుగోళ్లను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ విశ్లేషణ చేసింది. గత మూడు నెలల్లో జరిగిన మొత్తం గృహాల అమ్మకాల్లో రూ.1 కోటి పైగా విలువ చేసినవే 40 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఇందులో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన ఇళ్ల అమ్మకాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు దేశంలో రూ.50 లక్షల్లోపు నివాస అమ్మకాలు తగ్గాయి. మరోవైపు రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 5 శాతం తగ్గి 28,424 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది 38 శాతంగా ఉన్న వీటి అమ్మకాలు 33 శాతానికి తగ్గాయి.**

**రూ.కోటికి పైగా ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 2023 తొలి త్రైమాసికం (క్యూ1)లో 29 శాతం, క్యూ2లో 31 శాతం, క్యూ3లో 35 శాతం, క్యూ4లో 39 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. 2024 మార్చి త్రైమాసికంలో దేశంలోని ఆయా ప్రధాన నగరాల్లో మొత్తంగా 9 శాతం వృద్ధితో 86,345 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో 79,126 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో రెండో సారి అత్యధిక అమ్మకాలు చోటు చేసుకున్నాయి. మొత్తం విక్రయాల్లో కోటికి పైగా ధర కలిగిన 34,895 నివాసాలు అమ్ముడయ్యాయని.. సంఖ్యాపరంగా గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 51 శాతం పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బాలాజీ తెలిపారు. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమాసికంలో నివాసాలు, ఆఫీసు స్పేస్ అమ్మకాల్లో కీలక వృద్ధి చోటు చేసుకుందన్నారు. హైదరాబాద్ నివాస అమ్మకాలు 15 శాతం పెరిగి 9,550 యూనిట్లుగా నమోదయ్యాయి. 2023 ఇదే మార్చి త్రైమాసికంలో 8,300 యూనిట్ల విక్రయాలు జరిగాయి.**

# టెట్ దరఖాస్తు చాలా టఫ్!

- వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు
- ఫీజు చెల్లింపునకు అభ్యర్థుల పాట్లు
- డబ్బు చెల్లించినా జనరేట్ కాని నంబర్
- హెల్ప్‌లైన్‌ను ఆశ్రయిస్తున్న అభ్యర్థులు
- ఈ నెల 10తో ముగియనున్న గడువు
- అయోమయంలో అభ్యర్థులు ప్రభుత్వం స్పంచాలి
- బిఎడ్ సంఘం జిల్లా నాయకులు ఘంటసాల పెంటయ్య



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా బిఎడ్ సంఘం జిల్లా నాయకులు ఘంటసాల పెంటయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు చేద్దామని ప్రయత్నిస్తే ఫీజు తీసుకోదు.. కొంత మందికి ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించినా జర్నల్ నంబర్ జనరేట్ కాదు..మరికొంత మంది డబ్బులు అకౌంట్ నుంచి కట్ అయినా 'పేమెంట్ నాట్ డన్' అని వస్తుంది.. ఇంకొన్నిసార్లు ఫీజు చెల్లించేందుకు ప్రయత్నిస్తే 'ఎర్రర్ గేట్ వే' అని వస్తున్నది.. ఎస్‌బీఐ ఖాతాదారులు ఫీజు చెల్లించేందుకు ప్రయత్నిస్తే తీసుకోవడమే లేదు.. ఇవీ టెట్‌లో రెండు మూడు రోజులుగా అభ్యర్థులకు ఎదురవుతున్న తిప్పలని అన్నారు.రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగార్థుల కోసం నిర్వహించనున్న టెట్ దరఖాస్తుల ప్రక్రియ పెద్ద ప్రహసనాన్ని తలపిస్తున్నది. సాంకేతిక సమస్యలు నిత్యకృత్యం కావడంతో దరఖాస్తుదారులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో అభ్యర్థులంతా టెట్ హెల్ప్‌లైన్ నంబర్లను ఆశ్రయిస్తున్నారు. పేమెంట్ గేట్‌వే తమకు చెందినది కాకపోవడంతో హెల్ప్‌లైన్ సిబ్బంది ఏమీ చేయలేమంటూ సమాధానాలు ఇస్తున్నారు.కస్టమర్ కేర్ నంబర్లల్లో మూడు పని చేయడమే లేదు కానీ ఒక నంబర్ మాత్రం ఎప్పుడూ బిజీ వస్తున్నదని తెలిపారు.ఆయా నంబర్ ఎత్తిన వ్యక్తి సగం సగం సమాధానాలు ఇస్తూ మధ్యలోనే ఫోన్ కట్ చేస్తున్నారని మండిపడ్డారు.

### వెన్నాడుతున్న సెంటర్ సమస్య

టెట్ వెబ్‌సైట్‌లో తరుచూ సాంకేతిక సమస్యలు ఎదురవుతుండటంతో అభ్యర్థులు సతమతం అవుతున్నారు. ఓ అభ్యర్థి వారం రోజులుగా టెట్‌కు ప్రయత్నిస్తున్నా దరఖాస్తు పూర్తికావడం లేదు. దీంతో ఏం చేయాలో తెలియక ఆందోళనకు గురవుతున్నాడు. దరఖాస్తులు ఎక్కువ వచ్చినప్పుడల్లా జిల్లా కేంద్రాల సెంటర్లను బ్లాక్ చేస్తున్నారు. దీంతో ఆలస్యంగా దరఖాస్తు చేస్తే పరీక్ష కేంద్రాలు దూరంగా పడతాయేమోనన్న ఆందోళనతో అభ్యర్థులు ముందుగానే దరఖాస్తు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సాంకేతిక సమస్యలు, ఫీజు చెల్లింపు సమస్యలు వారిని వెంటాడున్నాయి.

అభ్యర్థుల్లో కలవరం

టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మార్చి 27న ప్రారంభం కాగా, ఈ నెల 10తో గడువు ముగియనున్నది. గతంలో దరఖాస్తు గడువును పొడిగించలేదు. ఈసారి పొడగించకపోవచ్చన్న వాదనలు వినిపిస్తున్నాయి.సాంకేతిక సమస్యలతోపాటు దరఖాస్తు గడువు సమీపిస్తుండటంతో అభ్యర్థుల్లో కలవరం మొదలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరినారు.

# కొమ్మూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భారీ చేరికలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణం మరియు జనగామ రూరల్ తరిగొప్పుల,బచ్చన్నపేట మండలాల నుండి దాదాపుగా 500 మంది బీఆర్ఎస్ కు చెందిన ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు జిల్లా మండల నాయకులు పెద్ద ఎత్తున డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళ్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజాపాలనకు ఆకర్షితులమై జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో మేము పార్టీలకు వస్తున్నామని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జనగామ పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్ బొట్ల శ్రీను,పెంబర్తి మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్ మరియు మిషనరీ సంస్థల అధినేత భారాస నాయకులు బక్క ప్రవీణ్ కుమార్,తరిగొప్పుల మండల అక్కరాజు పల్లి మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ బారసా సీనియర్ నాయకులు జొన్న గాని కిష్టయ్య,బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి మల్లేష్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ మల్లం శ్రీశైలం తదితరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవితే సూత్రధారి



- ఆమెకు బెయిల్ ఇవ్వొద్దన్న ఈడీ
-కొడుకు పరీక్షల నేపథ్యంలో బెయిల్ ఇవ్వాలన్న కవిత తరపు న్యాయవాది
-బెయిల్ పిటిషన్ పై విచారణ ముగించిన స్పెషల్ కోర్టు
- 8న తీర్పు వెల్లడించనున్న స్పెషల్ జడ్జి కావేరి బవేజా

-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితే సూత్రధారి అని, అందుకే ఆమె బెయిల్ అప్లికేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని ఈడీ తరపు న్యాయవాది జోహెబ్ హొస్సేన్ కోర్టుకు తెలిపారు. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని వాదించారు. అయితే కొడుకు పరీక్షల నేపథ్యంలో కవితకు బెయిల్ ఇవ్వాలని ఆమె తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. ఈ పిటిషన్‌పై ఇరువైపు వాదనలు విన్న స్పెషల్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా తీర్పును రిజర్వ్ చేశారు. ఈనెల 8న ఉదయం తీర్పు వెలువరించనున్నారు. లిక్కర్ స్కాంలో అరెస్టై%ూ% తీహార్ జైల్‌లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవిత తన చిన్న కొడుకు పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం స్పెషల్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా విచారణ జరిపారు. కవిత తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ, ఈడీ తరపున జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. బెయిల్ పిటిషన్‌పై ఈడీ దాఖలు చేసిన కౌంటర్‌కు రిజాయిండర్ ఫైల్ చేసినట్లు సింఘ్వీ కోర్టుకు తెలిపారు. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం మహిళగా, అలాగే కొడుకు పరీక్షల నేపథ్యంలో కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. కవిత అరెస్ట్‌తో ఆమె కుమారుడు మానసికంగా కుంగిపోయాడని, ఈ ప్రభావంతో పరీక్షలకు గైర్హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. పిల్లల పరీక్షల సందర్భంలో తల్లి మద్దతు పిల్లలకు అవసరమన్నారు. తండ్రి, తల్లి పాత్రను భర్తీ చేయలేరని, ఇదే అంశంపై ప్రధాని మోడీ పరీక్షా పే చర్చ నిర్వహిస్తున్నారని కోర్టుకు వివరించారు. ఇలాంటి సందర్భంలో గతంలో పలు కేసుల్లో మహిళలకు న్యాయస్థానాలు బెయిల్ మంజూరు చేసిన కేసుల వివరాలు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రీతి చంద్రా, సౌమ్య చౌరసియా కేసులను సింఘ్వీ ఉదాహరించారు. కవితకు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చినా%ూ% తమకు అభ్యంతరం లేదన్నారు. 'తల్లితో ఉన్న ఆత్మీయత, అనుబంధాన్ని ఎవరూ తీర్చలేరు. మన కుటుంబాలకు ఓ విధానం ఉంది. దీంట్లో తల్లి పాత్ర కీలకం. కొడుకు హైదరాబాద్‌లో ఉన్నాడు. తల్లి జైల్లో ఉంది. తండ్రి కోర్టు కేసుల కోసం ఢిల్లీలో ఉన్నారు' అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ఆమె ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారు: ఈడీ

లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ తరపు న్యాయవాది జోహెబ్ హుస్సేన్ కోర్టుకు వివరించారు. దర్యాప్తు కీలక దశలో ఉన్న సమయంలో కవితకు బెయిల్ ఇవ్వడం వల్ల పూర్తి దర్యాప్తునకు ఆటంకం కలుగుతుందన్నారు. అలాగే ఆమె బెయిల్‌పై బయటకు వస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని ఆరోపించారు. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు. 'లిక్కర్ కేసు ప్లాన్ చేసింది కవిత. ఆధారాలను ధ్వంసం చేసిన వ్యక్తికి మధ్యంతర బెయిల్ ఇవ్వకూడదు. కవిత మొబైల్ ఫోన్లను మార్చడంతో పాటు ఆధారాలు ధ్వంసం చేశారు.' అని చెప్పారు. ఆమె ఈడీకి సమర్పించిన ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారన్నారు. ఇందులో 9 ఫోన్లను ఫార్మాట్ చేసి, డేటా డిలీట్ చేశారని కోర్టుకు వివరించారు. ఆమె సమర్పించిన మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ ల్యాబ్‌కి పంపినట్లు తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయని తెలిపారు. ఈ కేసులో వందల కొద్దీ డిజిటల్ పరికరాల్లో డేటా డిలీట్ చేయబడిందని చెప్పారు. మధ్యలో ఈడీ జాయింట్ డైరెక్టర్ భాను ప్రియా మీనా%ూ% కవితకు వ్యతిరేకంగా సేకరించిన సున్నితమైన ఆధారాలను నేరుగా జడ్జి కావేరి బవేజాకు చూపించారు. కవిత తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ అప్రూవర్ గా మారిన వ్యక్తిని బెదిరించారని ఆరోపించారు. కవితకి లిక్కర్ వ్యాపారంలో 33 శాతం వాటా ఉందని వాదించారు. "పరీక్షలు రాస్తోన్న కవిత కొడుకుకు%ూ% 22 ఏండ్ల సోదరుడు, తండ్రి, కవిత అక్కా చెల్లెళ్లు ఉన్నారు" అని తెలిపారు. భారతీయ కుటుంబాల్లో ఇతర కుటుంబ సభ్యులు కూడా పిల్లలకు మద్దతుగా నిలుస్తారని వాదించారు. ఇప్పటికే కొన్ని పరీక్షలు ముగిసాయని, కవిత కుమారుడికి ఎగ్జామ్ యాంగ్జైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదన్నారు. 19 ఏండ్ల కవిత పెద్ద కొడుకు స్పెయిన్‌లో ఉన్నాడని, అరెస్టైన తల్లిని చూసి తాను వెళ్ళిపోయాడని తెలిపారు. కవిత తన వ్యక్తిగత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు, కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వడం లేదన్నారు. మహిళ కాబట్టి మధ్యంతర బెయిల్ ఇవ్వమనడం సరికాదన్నారు. మధ్యంతర బెయిల్‌పై వాదనలు ఇవ్వకుండా కేస్ డైరీపై వాదనలు వినిపిస్తున్నారని అభిషేక్ మను సింఘ్వీ అభ్యంతరం తెలిపారు. కాగా, ఇరువైపు వాదనలు ముగించిన స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా తీర్పును రిజర్వ్ చేశారు. ఏప్రిల్ 8 (సోమవారం) ఉదయం 10:30 గంటలకు తీర్పు వెలువరించనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 20న విచారణ చేపడతామని వెల్లడించారు.

# ప్రజలు తాగునీటికి
# ఇబ్బంది పడకుండా చూడాలి



- నీటి వనరును నిత్యం శుభ్రం చేయడంతో పాటు, క్లోరినేషన్ చేయాలి
-పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
-అవసరానికి 15 ఫైనాన్స్, పంచాయతీ నిధులను వినియోగించాలి
- జిల్లా తాగునీటి సరఫరా ప్రత్యేక అధికారిణి, అనితా రామచంద్రన్

నల్గొండ కలెక్టరేట్ న్యూస్:
నల్గొండ జిల్లాలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని నల్గొండ జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారిని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని గ్రామీణ పట్టణ, ప్రాంతాలలో తగు నీటి సరఫరా పై మిషన్ భగీరథ, మున్సిపల్, ఇంజనీరింగ్, ఎంపీడీవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు వెళ్లాలని, ఇంజనీరింగ్ అధికారులు,ఎంపిఓ, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా తాగినీటి సమస్య ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా అన్ని తాగు నీటి నీటి వనరులను శుభ్రం చేయించడంతోపాటు, తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని చెప్పారు.టాంకులు క్లోరినేట్ చేయాలని ఆదేశించారు. అలాగే ఎక్కడైనా ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నట్లు ఉంటే శుభ్రంగా ఉన్న వాటిని మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, గ్రామాల వారిగా పనులను సమీక్షించాలని సూచించారు.తాగునీటి పనుల పూర్తికి గాను అందుబాటులో ఉన్న 15 ఫైనాన్స్, గ్రామపంచాయతీ, ఇతర నిధులను వినియోగించుకోవాలని చెప్పారు.

ముందుగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచం దన జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై వివరాలను అందజేశారు. జిల్లాలో 884 రెవెన్యూ గ్రామాలు, 1744 హాబిటేషన్లో తాగునీటిని సరఫరా చేస్తున్నామని ,మూడు లక్షల 78,000 ఇండ్లకు తాగునీటి సరఫరా చేస్తుండగా, పట్టణ ప్రాంతంలో ప్రతిరోజు 68 ఎం ఎల్ డి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నల్గొండ పట్టణానికి సంబంధించి ఉదయ సముద్రంలో సరిపోయినంత తాగునీరు ఉందని చెప్పారు. ఇటీవలే అన్ని బోర్లను ఫ్లషింగ్ చేయించడం జరిగిందని, మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించాలని, ఇతరత్రా అవసరాలకు వినియోగించవద్దని ఈ సందర్భంగా ఆమె కోరారు. మండలాలలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు, ఎంపీ ఓ, ఎంపీడీవోలు ప్రతిరోజు గ్రామాలలో క్షేత్రస్థాయికి వెళ్లి తాగునీటిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్య వస్తే తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇట్రా ద్వారా ప్రతి చివరి ఇంటికి తాగునీరు అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.

అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో మూగ జీవాల కోసం నీటి తొట్టేలను ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఆర్ ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఈ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిపిఓ మురళీ జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులు,ఎంపిడి వోలు తదితరులు పాల్గొన్నారు.